
ప్రజాశక్తి

బుధవారం 24 సెప్టెంబర్ 2025 | 12 పేజీలు




తిరుపతి



చిత్తూరు

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పణ
- అంకురార్పణతో సకలదేవతలకు ఆహ్వానం
- తనివితీరా ఉత్సవాల వీక్షణకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

2లో



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీవారి ఆలయం

(మొదటి పేజీ తరువాయి)

నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

నేడు తిరుమలకు ఉప రాష్ట్రపతి, సీఎం రాక
భారీ భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

నూతనంగా ఎన్నికైన భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం తిరుమలకు రానున్నారు. వీరి పర్యటన సందర్భంగా టీటీడీ, జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆనవాయితీ ప్రకారం సంప్రదాయంగా ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు సిఎం చంద్రబాబు నాయుడు బుధవారం తిరుమలకు చేరుకుంటారు. శ్రీవారి దర్శనం నిమిత్తం భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణ ప్రత్యేక విమానంలో రేణిగుంటకు బుధవారం రాత్రి 8.20గంటలకు చేరుకుంటారు. 9.25 గంటలకి తిరుమల చేరుకుంటారు అక్కడే బస చేస్తారు. మరుసటి రోజు ఉదయం 7 గంటలకు శ్రీవారిని దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో ఆయకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలకనున్నారు. తిరుమలకు వీరితోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వస్తుండటంతో తిరుమల, తిరుపతిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇద్దరు ప్రముఖులు బుధవారం, గురువారం తిరుమలలోనే ఉండటనుండటంతో భద్రతపై సోమవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లా సంయుక్త కలెక్టర్ శుభంబన్సల్, తిరుపతి కమిషనర్ మౌర్యతో కలసి భద్రతా ఏర్పాట్లు, సౌకర్యాలపై సమీక్షించారు. భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై తిరుమల అదనపు ఎస్పీ తిరుమలలో పద్మావతి విశ్రాంతి గృహం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, శ్రీవారి ఆలయం, తిరిగి వాహనమండపం, అతిథి గృహం చేరుకోనుండటంతో పరిసరాల్లో భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణకు, డీఎస్పీ విజయ శేఖర్కి సూచనలు చేశారు. ప్రోటోకాల్ అంశాలు తదితర విధులతోబాటు తిరుమలలో ముఖ్యమంత్రి పర్యటన ఆద్యంతం పోలీసు భద్రత నడుమ సాగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బేడీ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

నేడు, రేపు తిరుమలలో సిఎం పర్యటన : కలెక్టర్

తిరుపతి టౌన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు, రేపు 24,25 తేదీల్లో రెండు రోజులపాటు తిరుపతి, తిరుమల పర్యటించనున్నారని మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. 24న బుధవారం సాయంత్రం 5.35 గంటలకు తాజ్ హోటల్లో ఏర్పాటు చేసిన హెల్ ప్యాడ్కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన 6.20గంటలకు తిరుమల గాయత్రి అతిథి గృహం చేరుకుంటారని, 7.40 గంటలకు బేడీ ఆంజనేయస్వామి గుడి వద్దకు చేరుకుని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకుంటారని పేర్కొన్నారు. అనంతరం అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేస్తారన్నారు. 25వ తేదీ గురువారం ఉదయం 9.10 నుంచి 9.50 గంటలకు వెంకటాద్రి నిలయం, ట్విన్ కమాండ్ సెంటర్, ఇంటెలిజెంట్ క్రౌడ్ అండ్ సైబర్ కంట్రోల్, శ్రీవారి ప్రసాదాల ఇంగ్రెడియెంట్స్, విజన్ బేస్డ్ సార్టింగ్ మెషిన్ ప్లాంట్ను ప్రారంభిస్తారని, 10.35 గంటలకు తిరుపతి హోటల్ తాజ్ సమీప హెలిప్యాడ్ చేరుకుని హెలికాప్టర్ ద్వారా అమరావతికి బయలుదేరి వెళ్తారని కలెక్టర్ తెలిపారు.

చెత్త సేకరణ కచ్చితంగా జరగాలి

జెడ్పీ సీఈఓ రవికుమార్

ప్రజాశక్తి- యాదమరి: ఇంటింటికి చెత్త సేకరణ కచ్చితంగా చేపట్టాలని జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్ గ్రామపంచాయతీ అధికారులు ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని కాసిరాళ్ల గ్రామపంచాయతీ పెరుమాళ్ళ పెంట గ్రామంలో మురుగునీటి కాలువ సమస్యను ఆయన పరిశీలించారు. సమస్య పరిష్కారం కొరకు జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే ఇంటింటి చెత్త సేకరణ కచ్చితంగా జరుగాలని ప్రతిగ్రామంలో చెత్తను సేకరించి ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డుకు తరలించాలన్నారు. చేతసేకరణ కొరకు రిక్షా లేకుంటే వెంటనే కొనుగోలు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో పెంచల వీరేంద్ర పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

విజృంభిస్తున్న దోమలు

- వర్షాల కారణంగా వేగంగా వృద్ధి
- సాయంత్రం వేళల్లో కుప్పలుగా ఇళ్లల్లోకి..
- నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం
- డెంగీ, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలు
- అధికారుల తీరుపై ప్రజల అసహనం


ఎల్లసముద్రం ఎస్టీ కాలనీలో..

ప్రజాశక్తి- విజయపురం:


విజయపురం మండలంలోని గ్రామాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. వర్షాలు కురుస్తుండటంతో దోమల వృద్ధి వేగంగా జరుగుతోంది. గుంపులు గుంపులుగా పుట్టుకొస్తున్న దోమలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. సాయంత్రమైతే చాలు..ప్రజలు తలుపులు తెరవాలంటేనే భయపడిపోతున్నారు. వీధుల్లో డ్రైనేజీలను రోజుల తరబడి శుభ్రపరచకపోవడంతో మురుగునీటిపై దోమలు వేగంగా వృద్ధి చెందుతున్నాయి దీంతో ప్రజలు రోగాల భారినపడే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు చేపట్టవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. దోమల నియంత్రణ చర్యలను మొక్కుబడిగా చేపడుతూ ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ పరిస్థితి గ్రామ పంచాయతీలతో మరింత అధ్వానంగా తయారైంది.

పాత టైర్లు వర్షపు నీటి నిల్వలు

రామిరెడ్డి కండిగ గ్రామపంచాయతీలో ఇష్టకామేశ్వరం గ్రామంలో ఓ రైతు ఇంటిదగ్గర పాత టైర్లు వేసి ఉండటంతో అందులో వర్షపు నీరు నిలబడి దోమలకు నిలయంగా మారింది. కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా కనిపిస్తున్నాయి. సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు ప్రతిరోజు సర్వే పేరిట గ్రామాలలో తిరుగుతూ ఉన్న వారికి ఇది కనిపించకపోవడం శోచనీయం. దోమల వృద్ధి వలన విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే విజయపురం హెచ్‌డబ్ల్యూ, ఎల్లసముద్రం ఎస్టీకాలనీ ఇలా కూడా ఇళ్ల మధ్యలోనే పాచి పట్టిన నీరు నిలవడం తరచుగా కనపడుతుంది. ఇప్పటికైనా పై అధికారుల స్పందించి పారిశుధ్యం మెరుగుపరచాలని కోరారు.

జాడలేని ఫాగింగ్...

వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు వీధుల్లో ఫాగింగ్ చేపట్టకపోవడమే అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. వర్షాకాలం ప్రారంభమైందంటే గతంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తేడా లేకుండా విరివిరిగా దోమల నివారణ చర్యలు చేపట్టేవారు. ఇప్పుడు పాలకులు పారిశుధ్య పనులు చేపట్టేవారు కరువయ్యారు. కొబ్బరి బోండాల్లోనూ నీరు నిలువ ఉండకుండా వాటిని జనావాసాల నుంచి దూరంగా తరలించే వారు. ఇళ్లు, పరిసరాలతో పాటు నిర్మాణంలోని నీటి ట్యాంకులు, వ్యర్థాలు, పాత సామగ్రిని తనిఖీ చేసేవారు. నీటి నిల్వలు తొలగించి, దోమల మందు పిచికారీ చేసేవారు. ఇటీవల భారీ వర్షాలు కురవడంతో సహజంగానే బయటి వాతావరణంలో పలు రకాలుగా నీటి నిల్వలు పెరిగాయి. ముఖ్యంగా వినియోగంలో లేని భవనాలు, నిర్మాణంలో ఉన్న కట్టడాల వద్ద దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమల నివారణలో ఫాగింగ్ ప్రధానం. గ్రామ పరిధిలో ఫాగింగ్ యంత్రాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నప్పటికీ వాటి సేవలను ఇంతవరకు వినియోగించిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా రికార్డుల్లో మాత్రం ఎప్పటికప్పుడు దోమల నివారణ చర్యలు చేపడుతున్నట్లు నమోదు చేస్తుండటం కొసమెరుపు. ఇదిలా ఉండగా పంచాయతీలు, పాలక వర్గాలు లేకపోవడం కూడా పారిశుధ్యం లోపించడానికి కారణమవుతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వర్షాకాలం కారణంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.


విజయపురం హరిజన వాడలో..

క్లోరినేషన్ ఏదీ...?

ప్రజలు తాగే రక్షిత మంచినీటి ట్యాంకుల్లోనూ క్లోరినేషన్ చేసిన దాఖలాలు కానరావడం లేదు. నిలువ నీరు ఉన్నచోట లార్వా వృద్ధి చెందే అవకాశాలు అనేకం ఉంటాయి. క్లోరినేషన్ చేయడం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అలాగే వీధుల్లోని నాలాల్లో సైతం బ్లీచింగ్ చేసిన పాపాన పోవడం లేదు. నీరు నిలువ ఉండే చోట్ల బ్లీచింగ్ చేస్తే ఆదిలోనే లార్వా అంతమై దోమల బెడద తగ్గుతుంది. ఆ చర్యలు కూడా గ్రామాల్లో చేపట్టడం లేదు. దీంతో సాయంత్రం వేళ్లలో లైట్లు వేయగానే నాలాల్లో ఉన్న దోమలన్నీ ఇళ్లలోకి చేరుతున్నాయి. గుంపులుగుంపులుగా వస్తున్న దోమల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పొంచి ఉన్న వ్యాధుల ముప్పు....

పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా వివిధ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. దోమకాటు వల్ల మలేరియా, డెంగీ, చికన్ గున్యా లాంటి విష జ్వరాలు సోకుతాయి. ముఖ్యంగా పగలు కుట్టే దోమల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉంది. అవి కుడితే డెంగీ, చికన్ గున్యా వంటి తీవ్రమైన జ్వరాలు వచ్చే ప్రమాదముంది. వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఆ స్పత్రులలో జ్వరపీడితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతానికి వైరల్ జ్వరాలతో ప్రజలు బాధ పడుతున్నప్పటికీ దోమల కారణంగా విషజ్వరాలు సోకే అవకాశాలు కూడా ఉన్నాయి. తాగునీరు సరఫరా చేసే ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయని కారణంగా నీరు కలుషితమై అతిసార ప్రభలే ప్రమాదం కూడా పొంచి ఉంది. అధికారుల వైఖరిపట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నిరసనలు



శ్రీకాళహస్తిలో..

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాష్ట్రంలో పనిగంటలను పెంచుతూ కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా 24వ తేదీ బుధవారం నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను యధాతథంగా రాష్ట్రంలోని టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నదని వీటిని ప్రధాన ప్రతిపక్షం బలపరుస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలోని కోటి మందికి పైగా కార్మికులపై ప్రభావం కలిగించే పని గంటల గురించి అసెంబ్లీలో మాట మాత్రం చర్చ లేదని, శాసనమండలిలో వైసీపీ అవకాశవాదంతో వ్యవహరించి బిల్లు ఆమోదానికి తోడ్పడిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని యావత్ కార్మికవర్గం టిడిపి, వైసిపిల మోసపూరిత వైఖరిని గమనించాలని, ఈ తప్పుడు విధానాలను నిరసిస్తూ 8 గంటల పనిని కాపాడుకోవడానికి సన్నద్ధం విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగే ఆందోళనా కార్యక్రమాలలో పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కార్మికులకు మురళి పిలుపునిచ్చారు.

శ్రీకాళహస్తి: కార్మికులు, ఉద్యోగుల చట్టబద్ధ హక్కు 8 గంటల పని దినాన్ని 13 గంటలుగా మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. 13 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, అందులో భాగంగానే అసెంబ్లీలో 8 గంటల పనిదినాన్ని 13 గంటలుగా నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహ మయ్యాయనడానికి ఇదే ఉదాహరణ అని తెలిపారు. మహిళలను రాత్రి షిఫ్టుల్లో సైతం పనిచేయించుకోవచ్చునీ, వీరికీ 13 గంటల పని విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. అధికారానికి ముందు ఒకలా, అధికారంలో మరోలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 13 గంటల పని విధానంపై కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపశమహరించుకోకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ప్రాంతీయ కార్యదర్శి గురునాధం, గంధం మణి, కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

13 గంటల పనిదినాన్ని వ్యతిరేకించండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపు

పలమనేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సమావేశంలో అధికారంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం, కార్మికులతో 13 గంటలు పనిచేయించుకోవడాన్ని అనుమతిస్తూ ఫ్యాక్టరీ సవరణ చట్టం–2025 ఆమోదింపజేయడం చేయడం దారుణమని, దీనిని కార్మిక వర్గం వ్యతిరేకించాలని జిల్లాలో కార్మిక వర్గం నిరసన కార్యక్రమాలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈ సంరద్భంగా గంగరాజు మాట్లాడుతూ పెట్టుబడిదారులను సంతృప్తి పరచటానికి రాష్ట్ర కార్మిక వర్గంపై ముప్పేట దాడి తీవ్రతరం చేసిందని, 13 గంటల పని దినాన్ని, అలాగే మహిళలు రాత్రి షిఫ్ట్‌లో కూడా పనిచేయాలన్న నిర్ణయాలు వాస్తవానికి పాలకవర్గాలు చాలా కాలంగా కోరుతున్న కోరికలే అని వాటికి రూపం ఇస్తూ చట్టం చేసింది మన రాష్ట్ర ప్రభుత్వమని, ఇది అత్యంత దుర్మార్గమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలన్నింటినీ కుదిస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌ని అమలు చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రానున్న కాలంలో రాష్ట్ర కార్మిక వర్గానికి, శ్రామిక జనానికి తీవ్ర నష్టమన్నారు. ఈ చట్టాలను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర కార్మిక వర్గం ఒక్కతాటిపైకి వచ్చి సమరశీల పోరాటాలకు పూనుకోవాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. పలమనేరు పట్టణంలోని కసాయివీధిలో మంగళవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిజన గుప్తా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో జయంతి, ధనమ్మ, బిల్డింగ్ గంగులప్ప, వెంకటేష్ గిరి పాల్గొన్నారు.


పలమనేరులో..

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఎదురుగా ఉన్న డివైడర్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఒకటవ పట్టణ ఎస్ ఐ తిరుపతయ్య కథనం మేరకు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా చనిపోయి పడివుండగా సంబంధిత సచివాలయ విఆర్వో గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. డాక్టరు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారన్నారు. మృతుడు వయస్సు సుమారు 55-60 సంవత్సరాలు వుంటుందని , సిమెంట్ కలర్ చెక్స్ కలిగిన పాత చొక్కా, మాసిపోయిన బ్లూ కలర్ చెక్స్ లుంగీ ధరించి, తెల్లని గడ్డం కలిగి వున్నా డన్నారు. ఎడమ కాలికి పాత గాయానికి కట్టు కట్టి వున్నారు. మృతుని ఆచూకీ తెలిస్తే ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కి సమాచా రం ఇవ్వా లన్నా రు. మృత దేహాన్ని మార్చురిలో ఉంచా మన్నా రు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



గుర్తు తెలియని మృతదేహం

చంద్రగిరిలో మరొకరు..

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరి మండలం, దోర్నకంబాల పంచాయతీలోని నాగల చెరువులో ఓవ్యక్తి మృత దేహం లభ్యమైంది. పోలీసుల కథనం మేరకు మండలంలో నాగలచెరువులో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడని గొర్రెల కాపురులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు మృత దేహాన్ని పరిశీలించగా మృతుడు రాయలపురం పంచాయతీ, వెంకటంపేటకు చెందిన మునిరాజా(45) గా గుర్తించారు. మునిరాజా కూలి పనులు చేసుకొని జీవిస్తున్నాడు. ఆదివారం నుండి మునిరాజ కనిపించలేదు. మద్యం తాగి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : బేలుపల్లి రెవెన్యూ పరిధిలోని పంట పొలాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ పరశురాముడుకి ముందస్తు అందిన సమాచారం మేరకు వెంటనే పోలీసులు దాడి చేసి, పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. దాడిలో 9,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో వీరిని సంతోష్ (33), హేమగిరి (40), చంగల్రాయప్ప (60)లుగా గుర్తించారు. వీరిపై పలమనేరు రూరల్ సీఐ పరశురాముడు కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు.

In the Court of the VII Additional District Judge : Gudur
O.S.No. 3 / 2015
Duvvuru Madhu Sudhana Reddy - Plaintiff
Vs
1. Venumbaka Ramakrishna Reddy (Died) and 4 others - Defendants

Notice

To,
D4. Venumbaka Bindhu,
D/o Late **Ramakrishna Reddy,**
D5. Venumbaka Sai Jahnavi,
D/o Late **Ramakrishna Reddy,**
D4 & D5 are Residing at Beside Jack & Zil School, Rama Krishna Puran, Naidupeta Town and Mandal, Tirupati District.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే7-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.రాఘవరెడ్డి, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, గూడూరు.
సెల్: **70132 05831**

ఇద్దరు అదృశ్యం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఇద్దరు అదృశ్యమయ్యారని సిఐ శ్రీనివాసులు తెలిపారు మంగళవారం మండలంలోని ఎర్రయ్యపల్లి గ్రామానికి చెందిన శరత్ బాబు (40) ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. శరత్ బాబుకు మద్యం తాగి అలవాటు ఉండటంతో భార్య పుష్ప శరత్ బాబుతో ఈనెల 17వ తేదీ గొడవ పడడంతో భార్యపై అలిగి ఇంటి నుండి వెళ్లిపోయాడు. అప్పటినుండి వెతికిన ఆచూకీ కాన రాలేదని అతని భార్య పుష్ప పోలీసులకు ఫిర్యాదు చేశారు. ..ఒక మహిళ అదృశ్యం అయినట్లు కూర్మయిపల్లి గ్రామానికి చెందిన పాండు భార్య రూప (35) ఈనెల 17వ తేదీ రాత్రి భోజనం చేసి నిద్ర పోయారు. ఉదయం భర్త పాండు నిద్ర లేచి చూసేసరికి రూప ఇంట్లో కనిపించలేదు. తెలిసిన వారి ఇళ్ల వద్ద, బంధువులు ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో 23వ తేదీ భర్త పాండు ఫిర్యాదు చేయడంతో ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ వి. ఆనంద కుమార్ తండ్రి వి. మునిక్రిష్ణయ్య సూచనల మేరకు నా క్లయింట్ వి. ఆనందకుమార్ తన **ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు నెం: 6990/1981** ను పోగొట్టుకున్నారు. తన తల్లి గారి పేరున వున్న డాక్యుమెంటు **వి.గిరిజ గారు** ఇస్కాన్ టెంపుల్ రోడ్డు ఆటోలో ప్రయాణము చేయు సమయములో దారిపోయినది. మరియు నాక్లయింట్ అలిపిరి పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసినారు. సదరు ఒరిజినల్ లింక్ డాక్యూమెంట్ ఎవరికైనా దొరికిన మెడల నాకు గాని లేక నా క్లయింట్కు గానీ ఇవ్వవలసినది. అట్లు కాకుండా సదరు పత్రము పై ఏలాంటి విక్రయ, అగ్రిమెంట్, తనఖాలు చేసిన యెడల అవి చట్టరీత్యా ఎంతమాత్రము చెల్లనేరవు. అట్టివార్ల పై నాక్లయింట్ తీసుకును సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురిని హెచ్చరించడమైనది కావున, క్రింద పేర్కొన్న షెడ్యూలు ఆస్థి పై ఎటువంటి అక్షేపణలు, ఆరోపణలు ఎవరికైనను ఉన్న ఎడల ఈ ప్రకటన ప్రచూరించిన తేది మొదలు ఏడు (7) దినముల లోపల క్రింద తెలిపిన అడ్రస్సుకు తెలియపరచవలసినదిగా తెలియ జేయడమైనది.

షెడ్యూలు

తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-డి, తిరుపతి అర్బన్ మండలం, అక్కారాంపల్లి గ్రూపు మరియు గ్రామలెక్కదాఖలా, నెం. 32 కొంకాచెన్నయగుంట, సర్వే నెంబరు.172/2లో తిరుపతి టౌన్ మునిసిపల్ కార్పోరేషన్ 22వ వార్డుకు చేరిన థర్డ్ క్రాస్, రవీంద్రనగర్ రెసిడెన్షియల్ ఏరియాలో ఈ దినము నాకు హక్కు కలిగి నీకు సెటిల్మెంటు పత్రము ద్వారా చెందజేయు తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్ వారి డోరు నెంబరు. 22 -19-15/1 (అసెస్మెంటు నెంబరు. 1012076797) గల ఎ.సి.సి. రూముకి హద్దుల, కొలతలు వివరములు **తూర్పు :** రోడ్డు, **పడమర:**ఖాళీ జాగా **ఉత్తరం:** డోరు నెంబరు.22-19-15/హెచ్ గల ఇల్లు **దక్షిణం :**రోడ్డు

ఈ హద్దుల మధ్యన గల తూర్పు పడమర ఉత్తరం వైపు అడుగులు 46 కు మీ. 14.03 ర్లు తూర్పు - పడమర దక్షిణం వైపు అడుగులు 43 కు మీ. 13.115 ర్లు ,ఉత్తరం - దక్షిణం తూర్పు వైపు అడుగులు 37 కు మీ. 11.285 ర్లు ఉత్తరం - దక్షిణం పడమర వైపు అడుగులు 33 కు మీ. 10.065 ర్లు **మార్పు 1557.5 చ.అ.లు లేక 173.05 చ.గ.లు** గల జాగా పూరాయున్నా, సదరు జాగాలో **1012 చ. అ. లలో** కట్టియుండు గ్రౌండ్ ఫ్లోర్ ఎ.సి.సి. రూమున్నూ, సదరు రూమునకి అమర్చిన తలుపులు, ద్వారములు, కిటికీలు, గవాక్షులు, అలమరలు, కరెంటు వైరింగ్, కరెంటు సర్వీస్ కనెక్షన్స్ నెం. 5534405001172, 5534405001182 ర్లు, అడుగు నేల, పై కప్పు, యావత్తు యిూజ్మెంటు హక్కులతో సహా. ఇది అసైన్మెంటు ఆస్తి కాదు. ఈ ఆస్తి తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా పరిధిలో కలదు.

KATARI MAHESH M.A.,LL.M.,ADVOCATE
D.NO.19-12-351,BAIRAGIPETTADA,
TIRUPATI,CELL:9652405240

IN THE COURT OF THE 1ST ADDL. DISTRICT JUDGE, CHITTOOR.
O.S.NO. 59 OF 2023
Between
G.Krishnamoorthy & others ...Plaintiffs
And:
V.Santha & others ...Defendants
SUIT SUMMONS TO DEFENDANTS No. 2 to 4
To
2.V.Chandrika,D/o late V. Amarendra Naidu,
3.V.Naresh,S/o late V. Amarendra Naidu,
4.V.Dinesh, S/o late V. Amarendra Naidu,
All are residing at
D.No.10-191, Gandhi Road Extention, Chittoor Town and District. A.P
Sir, Please take notice that the above named petitioners filed the above suit against defendants for declaring the right and title of the plaintiffs over the suit schedule property. The above matter stands posted to **09-10-2025** for your appearance and for objections if any. Please take notice and be present on the said date before the Hon'ble court by **10-30 A.M.**, to raise objections, if any, either in person or through your counsel. If failed to do so, the matter will be decided ex- parte in your absence.

Sd/- **D.RAJENDRA REDDY**
Advocate for Plaintiffs
Place: Chittoor, Date: 23.09.2025

వీధి దీపాల ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : సంతపేట నుండి కాణిపాకం బైపాస్ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి సంబంధించిన పనులను నగరపాలక కమిషనర్ పి నరసింహ ప్రసాద్ స్వయంగా పరిశీలించారు. ప్రజా రవాణా సౌకర్యం మెరుగు పరచడంతో పాటు రాత్రి సమయంలో ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించేలా అవసరమైన ప్రదేశాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి,ఎసీపీ నాగేంద్ర,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న చిత్తూరు నగర కమిషనర్

రోడ్డు విస్తరణ పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: నగరంలో గాంధీ రోడ్డులో రోడ్డు విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో కోర్టు డౌన్ నుండి లీలీ బ్రిడ్జ్ వరకు జరుగుతున్న పనులను నగరపాలక కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మంగళవారం స్వయంగా పర్యవేక్షించారు. విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి, లైన్ల స్థానచలనం వంటి అంశాలపై విద్యుత్ శాఖ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : : NAIDUPET
E.P.No. 17/2023
O.S. No: 26/2022
Perimidi Munendra **...Petitioner/D.H.R**
Vs.
Chembeti Narayana **...Respondent/J.D.R**
To:- Respondent/J.D.R
Chembeti Narayana, son of Subramanyam, Hindu, aged about 41 years, R/o,Door.No. 6-12-61/12, Lothuvanigunta, L.A Sagaram, Naidupet Town and Municipality, Tirupathi District, Pin Code. 524126, Aadhar Card: 2822 9982 6336.

నోటీసు

ఇందు మూలముగా తెలియజేయుట ఏమనగా పై తెలిపిన రేస్పాండేటు/ J.D.R పై E.P లోని పిటిషనర్/D.H.Rకు ప్రొమిస్సరీ నోటు తాలుక డబ్బు రూ. 5, 89, 768/- రికవరీ కొరకు మరియు సదరు D.H.R ప్రొమిస్సరీ నోటు తాలుక డబ్బు రూ.5,89, 768/- సదరు రేస్పాండేటు/J.D.R చెల్లించలేని పక్షంలో, సదరు దావాలో అటాచ్మెంట్ చెయ్యబడిన పెటిషన్ షెడ్యూల్ ఆస్తిని జప్తు చేసి, సదరు ఆస్తిని అమ్మి D.H.R ప్రొమిస్సరీ నోటు తాలుక డబ్బు రూ. 5, 89, 768/- రికవరీ కొరకు పై పిటిషన్ వేసియున్నారు. పై పిటిషన్ ఆర్డర్సుకు గాను తే 10-10-2025 దిన వాయిదా వేసియున్నారు. కావున ఈ విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల తే: 10-10-2025 దిన ఉ.10.30ని. పై కోర్టులో హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసిందని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. ఇట్లు

ఏ. కిరణ్ కుమార్,
ఎం.సి.ఏ., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది, నాయుడుపేట.

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 446/2024, O.S.No. 226/2015
Chittem Ravindranath & another ...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others ...Respondents / Defendants
I.A. NOTICE TO RESPONDENTS 15, 18, 27, 28, 29, 30, 32, 33, 38, 43, 56, 60 & 61
R15) Chillakuru Vasanthamma, W/o Penchalaiah, R/a Sri Rama Nagar colony, Srikalahasti, Tirupati District
R18) Patnam Damodara Modali, S/o Manikyam Modali, R/a 16-521, Sri Rama Nagar Colony, Srikalahasti, Tirupati District
R27) Chemuru Narasimhulu, S/o Achaiah, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District
R28) Gunachari Siva Kumar, S/o Chiranjeevi, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District.
R29) Upparapalli Vijaya Bhaskar Reddy, S/o Ramachandra Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati Dist.
R30) Gangarapu Bharathi, W/o Dhananjayalu, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati Dist.
R32) Sangati Venkata Ramana Reddy, S/o Chinnaswamy Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Chittoor Dist.
R33) Kamjula Venkata Subba Reddy, S/o Gangi Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District.
R38) C.Venkataramana Reddy, S/o C.Chinnaswamy Reddy, R/a 16-981, Guruzi Veedi, Sreeram Nagar colony, Srikalahasti, Tirupati District
R43) Kandukuri Swathi, W/o Kandukuri Prem Kumar, R/a D.No.128, Prakasam Road, Tirupati, Tirupati District
R56) Melengi Sreedevi W/o Melangi Raghavulu Naidu, R/a D.No.15/102, B.P.Agraharam, Panagal post, Srikalahasti, Tirupati District
R60) Chinnamaru Tulasi, W/o C.Venkata Reddy, R/a D.No.3-305, Kondamitta, Srikalahasti Town and Mandal, Tirupati District.
R61) Manavarthi Masthanamma W/o Pashupalaleti Muni Raja Kumar, R/a D.No.16/630-1, Sree Ram Nagar colony, Srikalahasti, Tirupati District.
Please take notice that the petitioners/ plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 21.10.2025 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on 21.10.2025 at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 21.10.2025
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 447/2024, O.S.No. 226/2015
Chittem Ravindranath & another ...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others ...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENTS 15, 18, 27, 28, 29, 30, 32, 33, 38, 43, 56, 60 & 61
R15) Chillakuru Vasanthamma, W/o Penchalaiah, R/a Sri Rama Nagar colony, Srikalahasti, Tirupati District
R18) Patnam Damodara Modali, S/o Manikyam Modali, R/a 16-521, Sri Rama Nagar Colony, Srikalahasti, Tirupati District
R27) Chemuru Narasimhulu, S/o Achaiah, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District
R28) Gunachari Siva Kumar, S/o Chiranjeevi, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District.
R29) Upparapalli Vijaya Bhaskar Reddy, S/o Ramachandra Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati Dist.
R30) Gangarapu Bharathi, W/o Dhananjayalu, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati Dist.
R32) Sangati Venkata Ramana Reddy, S/o Chinnaswamy Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Chittoor Dist.
R33) Kamjula Venkata Subba Reddy, S/o Gangi Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District.
R38) C.Venkataramana Reddy, S/o C.Chinnaswamy Reddy, R/a 16-981, Guruzi Veedi, Sreeram Nagar colony, Srikalahasti, Tirupati District
R43) Kandukuri Swathi, W/o Kandukuri Prem Kumar, R/a D.No.128, Prakasam Road, Tirupati, Tirupati District
R56) Melengi Sreedevi W/o Melangi Raghavulu Naidu, R/a D.No.15/102, B.P.Agraharam, Panagal post, Srikalahasti, Tirupati District
R60) Chinnamaru Tulasi, W/o C.Venkata Reddy, R/a D.No.3-305, Kondamitta, Srikalahasti Town and Mandal, Tirupati District.
R61) Manavarthi Masthanamma W/o Pashupalaleti Muni Raja Kumar, R/a D.No.16/630-1, Sree Ram Nagar colony, Srikalahasti, Tirupati District.
Please take notice that the petitioners/plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 21.10.2025 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **21.10.2025** at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 21.10.2025
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 448/2024, O.S.No. 226/2015
Chittem Ravindranath & another ...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others ...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENTS 15, 18, 27, 28, 29, 30, 32, 33, 38, 43, 56, 60 & 61
R15) Chillakuru Vasanthamma, W/o Penchalaiah, R/a Sri Rama Nagar colony, Srikalahasti, Tirupati District
R18) Patnam Damodara Modali, S/o Manikyam Modali, R/a 16-521, Sri Rama Nagar Colony, Srikalahasti, Tirupati District
R27) Chemuru Narasimhulu, S/o Achaiah, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District
R28) Gunachari Siva Kumar, S/o Chiranjeevi, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District.
R29) Upparapalli Vijaya Bhaskar Reddy, S/o Ramachandra Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati Dist.
R30) Gangarapu Bharathi, W/o Dhananjayalu, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati Dist.
R32) Sangati Venkata Ramana Reddy, S/o Chinnaswamy Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Chittoor Dist.
R33) Kamjula Venkata Subba Reddy, S/o Gangi Reddy, R/a Shirdi Sai Nagar, Sri Ram Nagar Colony, Srikalahasti, Tirupati District.
R38) C.Venkataramana Reddy, S/o C.Chinnaswamy Reddy, R/a 16-981, Guruzi Veedi, Sreeram Nagar colony, Srikalahasti, Tirupati District
R43) Kandukuri Swathi, W/o Kandukuri Prem Kumar, R/a D.No.128, Prakasam Road, Tirupati, Tirupati District
R56) Melengi Sreedevi W/o Melangi Raghavulu Naidu, R/a D.No.15/102, B.P.Agraharam, Panagal post, Srikalahasti, Tirupati District
R60) Chinnamaru Tulasi, W/o C.Venkata Reddy, R/a D.No.3-305, Kondamitta, Srikalahasti Town and Mandal, Tirupati District.
R61) Manavarthi Masthanamma W/o Pashupalaleti Muni Raja Kumar, R/a D.No.16/630-1, Sree Ram Nagar colony, Srikalahasti, Tirupati District.
Please take notice that the petitioners/plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 21.10.2025 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on **21.10.2025** at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 21.10.2025
By order
B.UDAYA KUMAR
ADVOCATE, Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

గంగిశెట్టి లక్ష్మీనారాయణ సంస్మరణ సభ

ప్రజాశక్తి -గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ కుల సచివులు ఆచార్య పుత్తా రాజశేఖర్ రెడ్డి, ఆచార్య సి వరదరాజులు నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ సెక్రటరీ బి తిరుపతిరావు ఆధ్వర్యంలో అక్షర పరబ్రహ్మ యోగి,మాజీ ఉపకులపతి ఆచార్య గంగిశెట్టి లక్ష్మీ నారాయణ, సంస్కరణ సభ ద్రావిడ విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం దొరస్వామి గంగిశెట్టి లక్ష్మీనారాయణ లేని లోటు ఎవరూ తీర్చలేనిదని, విశ్వవిద్యాలయానికి ఆయన చేసిన అభివృద్ధిని ఎవరూ మరవలేనిదని విశ్వవిద్యాలయానికి యూజీసీ గుర్తింపు తీసుకురావడానికి ఆయన చేసిన కృషి అమోఘమని కొనియాడారు. మాజీ కుల సచివులు ఆచార్య పుత్తా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయనతో పనిచేసిన అనుభవాల గురించి చెబుతూ విశ్వవిద్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటిగ్రేటెడ్ కోర్సులను మొట్టమొదట ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రారంభించారన్నారు. గురుకులాన్ని విశ్వవిద్యాలయానికి తీసుకొచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ సెక్రటరీ ఆచార్య బి తిరుపతిరావు మాట్లాడుతూ తనకు విద్యార్థి దశ నుంచే గంగిశెట్టి లక్ష్మీనారాయణ ఆదర్శప్రాయులని, తాను నేడు ఇంతటి స్థాయికి ఎదగడానికి ఆయన ముఖ్య కారకులని పేర్కొన్నారు. ఆయన మంచి సాహితీ వేత్త అని, ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు. విశ్వ విద్యాలయంలో రెండు పర్యాయాలు శాశ్వత ఉద్యోగుల నోటిఫికేషన్ ఇచ్చి ఎంతో మందికి ఉద్యోగ అవకాశా లు కల్పించారన్నారు. ఆయన హయాంలోనే యూనివర్సిటీలో కొత్త కోర్సులు ప్రారంభించారని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ గంగిశెట్టి లక్ష్మీనారాయణ దగ్గర పని చేసిన



ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ సంస్మరణ సభ నిర్వహిస్తున్న దృశ్యం

అనుభవంతో ఈరోజు విశ్వవిద్యాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. డిప్యూటీ రిజిస్ట్రారు ఎం మాధవ నాయుడు మాట్లాడుతూ ఆయన వద్ద పర్సనల్ సెక్రటరీగా పనిచేశానని లక్ష్మీనారాయణ ఎంతో నిబద్ధతతో ఉండేవారని తెలిపారు. మిగతా వక్తలు మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుభవాలని పంచుకొని గంగిశెట్టి లక్ష్మీనారాయణకు ఘన నివాళులు అర్పించారు.

సబ్సిడీ పశుగ్రాస విత్తనాలు సరఫరా

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలో సబ్సిడీ పశుగ్రాస విత్తనాలు సరఫరా అయ్యాయని కావలసిన రైతులు పట్టాపాస్ బుక్ జిరాక్సు కాపీలు చూపించి విత్తనాలు తీసుకోవచ్చని వెదురుకుప్పం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రూపసుందరి మంగళవారం తెలిపారు. వెదురుకుప్పం మండలంలో మొక్కజొన్న విత్తనాలు 2,250 కేజీలు, హైబ్రిడ్ మల్టీకట్ ఎర్రజొన్న విత్తనాలు 700 కేజీలు అన్ని పశువైద్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. మార్కెట్ రేటు ప్రకారం కిలో మొక్కజొన్న రూ.68 కాగా ప్రభుత్వ రాయితీపై 17కు, మార్కెట్ రేటు ప్రకారం కిలో ఎర్రజొన్నలు రూ.92 కాగా ప్రభుత్వ రాయితీపై రూ.23కు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావలసిన రైతు సోదరులు భూమి పట్టా పాసు బుక్ జిరాక్సు కాపీ, ఆధార్ కార్డు జిరాక్సు కాపీ తీసుకొచ్చి సబ్సిడీ విత్తనాలు తీసుకోవచ్చని వెదురుకుప్పం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు తెలిపారు.



ఎంపీకి వినాయకుని చిత్రపటం అందిస్తున్న ఈవో పెంచలకిషోర్

వరసిద్ధి వినాయకుని సేవలో ఎంపీ

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయకుడిని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్ వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందించారు. అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెం టు వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి -వికోట : మండల కేంద్రం వికోటలోని దుర్గానగర్ దుర్గామాత ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు కామాక్షీ అలంకరణలో దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర శర్మ బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్థానిక తహశీల్దారు ఉదయ్ సంతోష్ తోపాటు మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం కామాక్షీ దేవి ఊంజల్ సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టరు ఎస్ఆర్ దామోదర్ రెడ్డి, కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి తుకారామ్, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని ముద్దనపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ కు సీఎం సహాయనిధి ద్వారా మంగళవారం ఆర్థిక సాయం చెక్కును కూటమి నేతలు అందించారు. స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద మూడు లక్షల ఆరు వేల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, సీతాపతి, గుర్రప్ప, వెంకటరామ గౌడు, కృష్ణా నాయక్, జయశంకర్, వెంకటాచలం, సత్తి, గిరి దాసు, రామకృష్ణప్ప, శంకరాచలం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో కల్వర్టు

- రాళ్లతో పూడ్చివేతకు యత్నం
- కబ్జాను అడ్డుకోకుంటే రైతులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి సమీపంలోని ఎన్‌హెచ్-219 జాతీయ రహదారిపై నిర్మించిన కల్వర్టును భూ బకాసురులు అక్రమంగా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని సంబంధిత అధికారులు అడ్డుకోకుంటే పెద్ద చెరువు నుండి కల్వర్టు ద్వారా వచ్చే నీటి ప్రవాహం రహదారిపై పడి పంటలు నాశనమయ్యే ప్రమాదం వుందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కల్వర్టును పూడ్చివేసేందుకు కబ్జాదారులు సిద్ధం చేసిన తెల్లరాళ్లు

రాళ్లతో పూడ్చివేతకు యత్నం

చెన్నై-బెంగళూరు జాతీయ రహదారికి తరలిం చాల్సిన రాళ్లను అక్కడే వేయడం ద్వారా కల్వర్టు పూడ్చివేతకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీనిపై గ్రామస్తులు తహశీల్దారు, మండల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కబ్జాను అడ్డుకోకుంటే రైతులకు నష్టం

ఈ అక్రమాలు ఆగకపోతే పైనున్న పెద్ద చెరువు నుండి వచ్చే నీటి ఒత్తిడి రహదారులపై పడుతుందని, రైతుల పంటలు నాశనం అయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు రవాణా సంస్థ అధికారులు, రెవెన్యూ సిబ్బంది కలిసి వెంటనే సర్వే నిర్వహించి అక్రమ కబ్జాలను అడ్డుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

కబ్జా విషయమై పరిశీలించి ఆక్రమణకు కారణమవుతున్న వారిపై తగు చర్యలు తీసుకుంటాం..

- ప్రసన్నకుమార్, బైరెడ్డిపల్లి తహశీల్దారు.

అనారోగ్యంతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు): అనారోగ్య సమస్యలు తాళలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శేషమనాయుడు కండ్రిగలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక దళితవాడకు చెందిన మనోహర్ (55) పూలతోట సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొంత కాలంగా దీర్ఘకాలిక పక్షవాత సమస్యతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో అనారోగ్య సమస్యను తాళలేక ఈ నెల 20 తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబీకులు తిరుపతి రుయాకు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.



పూజలు నిర్వహించి సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మండలం మోట్ల చేను పంచాయతీ నారుమాను కొట్టాలు హరిజనవాడలో సిసి రోడ్డు నిర్మాణ పనులను టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ మంగళ వారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభిం చారు. రూ. 26 లక్షలు ఎస్సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మణి, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రామచంద్ర తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వస్తువుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజారాం, బాబు, కనకరాజు, విభూషణ్, మనోహర్, తిరుపతి, సుబ్రమణి, ఎత్తిరాజులు, హైదర్ బాషా, సంతానం పాల్గొన్నారు.


తుమ్మిసి పెద్ద చెరువుకు నీళ్లు

తరలింపు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -శాంతిపురం: కుప్పం నియోజకవర్గంలోని అన్ని చెరువులను హంద్రీ - నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలతో నీరు నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే ఆదేశించారు. ఇందులో భాగంగా గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామి రెడ్డి (జని) చొరవతో 2 రోజులుగా పనులు నిర్వహిస్తున్నారు. తుమ్మిసి పెద్ద చెరువు కి కాలువ ద్వారా నీళ్లు మళ్లించడానికి హిటాచి ద్వారా పనులు చేస్తున్నారు. కొన్ని కారణాలవల్ల నీటి తరలింపునకు కాలువ పనులు నిలిచిపోయాయి. ఈ పనులను రైతులను ఒప్పించి వారి ద్వారా చిన్నారిదొడ్డి వద్ద నుండి కాలువ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామిరెడ్డి మాట్లాడుతూ ఈ మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చి, తుమిసి పెద్ద చెరువు నీటి మళ్లింపు కాలువ నిర్మాణానికి ముందుకు వచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే హంద్రీ-నీవా నీళ్లు తుమిసి పెద్ద చెరువు కి వస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ సరణ్ కుమార్ (చలపతి) టిడిపి నాయకులు పెద్దన్న, శివ పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.



తుమ్మిసి పెద్ద చెరువుకు నీటి తరలింపు పనులు నిర్వహిస్తున్న దృశ్యం



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపిడివో మనోహర్ గౌడ్


సచివాలయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో పి4 మొబైల్ అప్లికేషన్ షాప్‌పై ట్రైనింగ్ వర్క్ షాప్ ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మనోహర్ గౌడ్ మాట్లాడుతూ బంగార కుటుంబాలను గ్రామ సచివాలయం సిబ్బందికి క్లస్టర్ మ్యాపింగ్ ద్వారా మార్గదర్శికి బంగారు కుటుంబాలకి మధ్య మొబలైజేషన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎఓ లోకేష్, డిప్యూటీ ఎంపీడీవో శివయ్య, పి ఫోర్ కోఆర్డినేటర్ సచివాలయ సిబ్బంది పా ల్గొన్నారు.

గౌను చెరువుకు జలకళ

- చెరువు నుండి మొరవ పోతున్న నీరు
- రైతుల ఆనందం

ప్రజాశక్తి -బంగారుపాలెం: గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి చెరువులు జలకళ సంతరించుకున్నాయి. మండలంలోని మొగిలి గ్రామం అటవీ ప్రాంతంలోని అతి పెద్దదైన గౌను చెరువు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి చెరువు నిండి మొరవ పోతోంది. దీన్ని చూసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు బాగా కురుస్తుం డడంతో చెరువులు నిండుతున్నాయని చెరువుల నీటి వల్ల పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు ఆసక్తితో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మొరవ కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న గౌను చెరువు

వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో వెలసిన అల్లి యల్లమ్మ మొదటిరోజు పార్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఆనంద అయ్యంగార్ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని పార్వతి దేవి అలంకారంలో ఆలయ మాడవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి రమేష్ టెక్స్‌టైల్ వారు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఆలయ మాజీ ధర్మకర్తలు రవీంద్రారెడ్డి, పార్థసారథి రెడ్డి, గుణశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు సుమారు 400 మందికి అన్నదానం చేశారు.

కార్వేటినగరం: మండల పరిధిలోని డిఎంపురం పంచాయతీ పాత దేరా కండిగలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు గాయత్రి దేవి అవతారంలో మంగళవారం దర్శనమిచ్చారు. బెంగళూరుకు చెందిన గుత్తి బొబ్బిలి, ప్రమీల దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. జి గిరిబాబు, భారతి దంపతులు ఉంజల్ సేవకు 3,500 రూపాయలు విలువ చేసే గొలుసు వితరణ చేశారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఉంజల్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బుర్రా ఆనందుడు, బొబ్బిలి, హరినాధరాజు, భాస్కర్, డి ప్రకాష్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



బాలకృష్ణను కలిసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

బాలకృష్ణను కలిసిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -కుప్పం: బసవ తారకం కేన్సర్ ఆసుపత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళ వారం అసెంబ్లీ ప్రాంగణం లో కలిశారు. ఇటీవల కుప్పం నియోజకవర్గంలో బసవతారకం కేన్సర్ ఆస్ప త్రి ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షా సెంటర్ ను నిర్వహించారు. అత్యాధునిక కేన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయడంపై నందమూరి బాలకృష్ణకు ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుప్పం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించాలి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించి వారి సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎస్ఆర్‌పురం ఎంఆర్‌వో లోకనాథ పిల్లై కు యూనియన్ నాయకురాళ్లు చంద్రకళ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లాసహాయ కార్యదర్శి చంద్ర కళ ఏఐటీయూసీ జిల్లా నెల్లూరు కార్యదర్శి గోవింద స్వామి పాల్గొన్నారు.

దళిత ప్రాణాలంటే అధికారులకు అలుసా?: కెవిపిఎస్

ప్రజాశక్తి -గంగవరం: దళిత మణెమ్మ కుటుంబంపై సోమవారం గంగవరం తహశీల్దారు, గంగవరం సిఐ తీరుకు నిరసనగా మంగళవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో గంగవరం మండల తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు ఓబుల్ రాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ మాట్లాడుతూ గంగవరం మండలం, బూడిది పల్లిలో ఒక దళిత కుటుంబం గత 60 సంవత్సరాలుగా ఉంటున్న స్థలాన్ని పెత్తందారుల మెప్పుకోసం తహశీల్దారు, సిఐ ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమన్నారు. జెసిపితో వారు ఉంటున్న షెడ్డును తోసేస్తుంటే నరసింహులు భార్య మణెమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి స్పృహ తప్పి పడిపోతే ఆమె ప్రాణాలను రక్షించడానికి ఏమాత్రం సహాయం చేయకపోగా ఆమెను పక్కకి లాగి పారేస్తూ షెడ్ నేలమట్టం చేయడం చాలా బాధాకరమన్నారు. పెత్తందారులకు కొమ్ము కాస్తున్న తహశీల్దార్, పోలీస్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత మణెమ్మకు న్యాయం చేయాలని, బూడిదపల్లెలో అగ్రవర్ణాల నుంచి దళితులకు మాన, ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు. అగ్రవర్ణాలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు, దళితులు శ్మశానాన్ని వెంటనే రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. సోమవారం దళితుల పట్ల పోలీసులు



ధర్నా నిర్వహిస్తున్న కెవిపిఎస్ నాయకులు

అధికారుల నడుస్తున్న తీరు సమాజానికి సిగ్గుచేటన్నారు. మణెమ్మ ఆత్మహత్యకు ప్రోత్సహించిన తహశీల్దారు, సి ఐ లను వెంటనే సస్పెండ్ చేయాలి కోరారు. దళితుల ఇంటిని కూల్చేసిన పెత్తందారులకు కొమ్ము కాస్తున్న ఎమ్మెల్యే పీప వెంకటరమణారెడ్డి పై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయాలన్నారు.

మణెమ్మకు మెరుగైన వైద్యం అందించాలి

గత 60 సంవత్సరాలుగా స అనుభవంలో వున్న దళిత మణెమ్మకు అదే స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అధికారులు అలా చేయని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాకాల సుబ్రహ్మణ్యం, వెంకట ముని,అమర్నాథ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాజీ వార్డు సభ్యురాలు మృతి

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: మండలంలోని చీలంపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పిఎస్ రెడ్డెప్ప భార్య, మాజీ వార్డు మెంబర్ శివమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్ణాటకలోని ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా చైర్మన్ శ్రీనివాసులు అలియాస్ (వాసు) వెంటనే స్థానిక వైసిపి నాయకులు కలిసి ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో వైసిపి రాష్ట్ర ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు, బైరెడ్డిపల్లి మండలం ఎంపీపీ సతీష్, మొగసాల రెడ్డప్ప, స్థానిక సర్పంచ్ కొమ్మువెంకటేష్ , వార్డు మెంబర్లు షాకీర్,



శివమ్మకు నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

తబ్బు, చంద్రస్వామి. కో ఆప్షన్ సభ్యుడు ఫైజు, వైసిపి మండల యూత్ ప్రెసిడెంట్ వి మహేష్, బిసి సెల్ అధ్యక్షుడు పీరు, గ్రానైట్ మంజు, రాజారెడ్డి, ముని, వెంకటప్ప, జగదీష్, బాలాజీ, గణేష్, శివన్న, పురుషోత్తం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఇదేనా డబుల్ రోడ్డు..?

అధ్వాన్నంగా రాయల చెరువు - అనుపల్లి రహదారి

- రోడ్డు గుంతల మయం
- ఆ రోడ్డులో ప్రయాణం అంటే.. భయం
- ఏ గుంతలో పడతామో.. ఏమి జరుగుతుందో..?
- ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని.. ప్రయాణం





ప్రజాశక్తి - రామచంద్రపురం: ప్రభుత్వం మారింది.. కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో రహదారులను గుంతలు లేని రహదారులుగా తయారు చేయాలని ప్రభుత్వం ప్రకటనలు చేసింది. రాయలచెరువు - అనుపల్లె రోడ్డు రూపు రేఖలను మార్చి డబుల్ రోడ్డు వేస్తామని హామీలు ఇచ్చారు. ప్రభుత్వం మారి 16 నెలలు కావస్తున్న రాయల చెరువు-అనుపల్లి రోడ్డుకు పాలకులు, అధికారులు రోడ్డుపై ఉన్న గుంతలు మాత్రం పూడ్చలేదు. డబుల్ రోడ్డు గానూ మార్చలేదు. ఆ రోడ్డు మొత్తం గుంతలమయమై, వర్షపు నీరు నిండి కుంటలను తలపిస్తున్నది. ఆ రోడ్డు మార్గంలో ప్రయాణం చేయాలంటే, ప్రయాణికులు, వాహన చోదకులు నరకయాతన పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి వర్షపు గుంతలు నీటితో నిండిపోయాయి. ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో ఆ మార్గంలో వెళ్లేటప్పుడు గుంతల్లో పడి చాలామంది గాయాలు పాలయ్యారు. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. రాయల చెరువు నుండి సూరవారిపల్లి, గొల్లపల్లి, తిమ్మరాజు పల్లి, తిమ్మరాజు పల్లి హరిజనవాడ, వేప కుప్పం, నూతకుంటపల్లి గ్రామాల వద్ద రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రాయలచెరువు - అనుపల్లె రహదారిని డబుల్ రోడ్డు చేస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి తుడా నిధులతో టెండర్లు స్వీకరించారు. కానీ టెండరెత్తిన గుత్తేదారు పనులు చేస్తే తుడాలో బిల్లులు మంజూరు అవుతాయా? కావా? అనే భయంతో వెనుకంజ వేస్తున్నారు. తుడా నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ విచారణే, రాయల చెరువు-అనుపల్లి రహదారి నిర్మాణానికి గ్రహణం పట్టినట్లు అయిందని పలువురు అంటున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు, పాలకులు, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రాయల చెరువు - అనుపల్లి రోడ్డుపై గుంతలు పూడ్చి, మరమ్మతులు చేసి వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తపల్లి పాపయ్యకు టీచర్ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి పాపయ్య చిత్తూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. పాపయ్య ప్రతిష్ఠాత్మక నేషనల్ టీచర్ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డును శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న హైదరాబాదులోని లకిడికపూల్ భాస్కర ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు. శారద ఎడ్యుకేషన్ సొసైటీ ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా అత్యున్నత బోధనా పద్ధతులు సృజనాత్మక సంస్కరణలు విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులను అందజేస్తుంది. ఈ ఏడాది ఎంపికైన వారిలో తెలుగు ఉపాధ్యాయుడు కొత్తపల్లి పాపయ్య ఒకరు కావడం చిత్తూరు జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. ఇటీవలే ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా చిత్తూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం విశేషం. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న పాపయ్య తెలుగు భాష పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేందుకు అమలు చేస్తున్న నూతన బోధనా పద్ధతులు ఎంతగానో విద్యార్థులను ఆకట్టుకుంటుంది. ప్రతిష్ఠాత్మక అవార్డుకి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

దసరా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : శ్రీ శైలపుత్రి దేవి అలంకారంలో ఆరిమాని గంగమ్మ మంగళవారం భక్తులకు దర్శన భాగ్యం మిచ్చారు . మండలంలోని వి వి పురం గ్రామ పంచాయతీ ఆరిమాకుల పల్లి ఆరిమాని గంగమ్మకు నవరాత్రి ఉత్సవం లో భాగంగా ఆలయ పూజారి వెంకట చలపతి ఆచార్యులు అమ్మవారికి మహాగణపతి షోడశ పూజ ,బాల గణపతి హోమం, శ్రీ శైలపుత్రిదేవి హోమం, అభిషేకం నిర్వహించారు. ఎస్ఆర్ పురం తహశీల్దారు లోకనాథ పిల్లై కి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయ తీర్థ ప్రసాదాలు అందించారు. అమ్మవారికి అభిషేకం పద్మావతమ్మ హిమాచలపతి రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహులు వెంకట్ రాయల్, టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు. టి హిమాచలపతి రెడ్డి, పైనేని మురళి, సిద్దయ్య శెట్టి, జలంధర నాయుడు, హేమాద్రి యాదవ్ ,రమేష్ రెడ్డి, వెంకట రమణ పాల్గొన్నారు.



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి దంపతులు

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ గంగమ్మ దేవస్థానంలో దసరా మహోత్సవం సందర్భంగా మొదటి రోజు మంగళవారం అమ్మవారు బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అలంకారానికి ఉభయదారులుగా చౌడేపల్లికి చెందిన పిల్లారి జీవన్ ప్రకాష్ కుటుంబ సభ్యులు, పుంగనూరు గీతాదేవి లబురామ్ భవాని జ్యువెల్లర్స్, శిల్పా ముకేష్, మహా లక్ష్మి ఏజెన్సీస్ ఒంటిమిట్ట నాయునివారు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయ దారులతో గణపతి హోమం, చండీ హోమం నిర్వహించారు.

పట్టువస్త్రాలు సమర్పణ

దసరా మహోత్సవాలకు మంగళవారం పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్ర రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులతో విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. చల్లా రామచంద్రారెడ్డి దంపతులకు దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి ఏకాంబరం బోయకొండ గంగమ్మ దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం యాగశాలలో వేద ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి నాయకులు లక్ష్మీపతి రాజు బోయకొండ సుబ్బు అనూష్ రాయల్ రెడ్డి. సోమశేఖర్, అర్జున్ రాయల్, ముని పవన్, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిమల్లం ఆలయానికి జాతీయ గుర్తింపునివ్వండి



గుడిమల్లం ఆలయ ప్రాశస్త్యాన్ని తెలిపే పుస్తకాన్ని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు అందచేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని అతి పురాతన గుడిమల్లం పరుశురామేశ్వరాలయానికి జాతీయ గుర్తింపు వచ్చేలా చొరవ చూపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంగళవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల విరామ సమయంలో బొజ్జల పవన్ కళ్యాణ్ ను కలిసి పరుశు రామేశ్వరాలయ ప్రాసస్త్యాన్ని తెలిపే పుస్తకాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధిపై సమాలోచించారు.

యాంటీ ర్యాగింగ్, నషాముక్తి, సీ బాక్స్‌లపై అవగాహన



ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో యాంటీ ర్యాగింగ్, నషా ముక్తి, సీ బాక్స్ కమిటీలు విశ్వ విద్యాలయంలోని విద్యార్థులుకు యాంటీ ర్యాగింగ్, నషాముక్తి, సి-బాక్స్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం సాహిత్య సంస్కృతి డీన్, విజిలెన్స్ ఆఫీసర్ ప్రొ.సత్యనారాయాణాచార్య, సాహిత్య విభాగం అధ్యక్షులు ప్రొ.కె.రాజగోపాలన్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులుకు అవగాహన కల్పించారు.

ఎన్ఎస్ఎస్ దినోత్సవం



ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థినులు సమాజసేవలో భాగం కావాలన్నారు. ఒక ఊరిని దత్తత తీసుకుని, ఆ ఊరిలోని పరిసరాల పరిశుభ్రత, అక్షరాస్యత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ వేమూరి జయరాం ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణకు విద్యార్థినులు సంకల్పించాలన్నారు. కాలం విలువ తెలుసుకొని చదువుతో పాటు సమాజసేవలో భాగస్వామ్యులు కావాలన్నారు. వసుదైక కుటుంబం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ దివ్యవాణి, డాక్టర్. కస్తూరి, డాక్టర్. శోభ, డాక్టర్. అన్నమ్మ, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని వాలంటీర్లు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్నదానం





ప్రజాశక్తి-తిరుపతి సిటి: తిరుమల, శ్రీభవనేశ్వరి నిలయం హంపిమఠం ఆధ్వర్యంలో తిరుమల శ్రీశారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 22 నుంచి అక్టోబరు 2వ తేది వరకు ప్రతి రోజు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించ నున్నట్లు హింపి మఠం మేనేజరు మంజుల వెంకటేష్ తెలిపారు. తిరుమలలోని హంపిమఠం వద్ద మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గత 10 సంవత్సరా లుగా కర్నాటకకు చెందిన జగద్గురు శంకరాచార్య విద్యారణ్యభారతీ స్వామిజీ ఆదేశాల మేరకు ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి రోజు సుమారు 5 వేల మందికి అన్నప్రసాదం అందిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎలాంటి కానుకలు స్వీకరించకుండా పూర్తిగా మఠం ఖర్చులతో ప్రసాదవితరణ చేస్తున్నామని తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్టోర్ హమాలీల కష్టంలో ఎమ్మెల్యేల చొరబాటును ఆపాలి

ముఖ్యమంత్రికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి విజ్ఞప్తి



ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: బరువులు ఎత్తే స్టోర్ హమాలీల కష్టంలోనూ, వాటాల కోసం పోటీ పడుతున్న అనంతపురం, చిత్తూరు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాటి ఉదయం ఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యాలయం ఎదుట స్టోర్ హమాలీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని కందారపు మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ తమ కష్టాన్ని నమ్ముకుని బరువులు ఎత్తడమే వృత్తిగా పనిచేస్తూ... సంస్థ నుంచి వచ్చిన ఆదాయాన్ని పంపిణీ చేసుకుంటూ జీవిస్తున్న స్టోర్ హమాలీలలోకి కాంట్రాక్టర్ల రూపంలో తెలుగుదేశం పార్టీ నాయకులను చొప్పించడానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు తాపత్రయపడుతూ స్టోర్ హమాలీల కష్టంలో భాగం కోసం జొరబడాలనుకోవడం దారుణమని వీరి చర్య సిగ్గుచేటని అన్నారు. దశాబ్దాలుగా ఎస్పీడీసీఎల్ పరిధిలో స్టోర్ హమాలీల సొసైటీలకు పనులు అప్పగించడం ఆనవాయితీగా ఉందని ఈ ఆనవాయితీని మార్చాలని కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పమని కాంట్రాక్టర్ల దగ్గర హమాలీలను కూలీలుగా పని చేయమని ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకొని రావడం అన్యాయమని గతంలో ఉన్న పద్ధతిని అమలు చేయమని కోరాల్సిన దుస్థితి కార్మికులకు ఏర్పడిందని గుర్తు చేశారు. స్టోర్ హమాలీలకు ప్రస్తుత విధానాన్ని రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సిఎండి సంతోషరావు జోక్యం చేసుకొని హమాలీల కష్టాన్ని గౌరవించాలని, వారికి న్యాయం చేయాలని కోరారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తాము సంపాదిస్తున్నది సరిపోక కూలీల కష్టంలోకి జొరబడటం వారిని బెదిరింపులు గురి చేయటం వారిని వ్యంగ్యంగా మాట్లాడుతూ అవమానించడం దారుణమని తక్షణం వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయం చేయాలని లేనిపక్షంలో రిలే దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టోర్ హమాలీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరోగ్యదాస్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి అధికారుల చుట్టూ, ఎమ్మెల్యేల చుట్టూ... తాము, తమ కుటుంబ సభ్యులు తిరిగి పలుమార్లు విజ్ఞప్తులు చేసినా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అవమానించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యేలను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. స్టోర్ హమాలీలు చేపట్టిన పోరాటానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం కార్యదర్శి శివశంకర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, స్టోర్ హమాలీస్ యూనియన్ నాయకులు చలపతి కర్నూలు, శ్రీనివాసులు విజయవాడ, సుబ్బారావు కడప, వెంకటేశ్వర్లు గుంటూరు, బాజీ గూడూరు, రమేష్ అనంతపురం నాగమణి చిత్తూరు జయచంద్ర, విజయుడు, చిన్న ఆంజి, ప్రదీప్, పుల్లారావు, భార్గవ్ పాల్గొన్నారు.

మామిడి రైతులకు రూ.480 కోట్లు జమ చేయాలి

ఆలస్యం చేస్తే అక్టోబర్లో ఉద్యమం తప్పదు : మామిడి రైతుల సంక్షేమ సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు మురళి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల అకౌంట్లో నేటికీ రూ.480 కోట్లు జమ చేయకపోవడం దుర్మార్గమని ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘం కార్యవర్గం తీర్మానించింది. మంగళవారం చిత్తూరు ఎస్టియు కార్యాలయంలో మామిడి రైతుల సంక్షేమ సంఘం సమావేశం డాక్టర్ టి.జనార్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పల్ప్ ఫ్యాక్టరీలకు తోతాపురి మామిడి సరఫరా చేసి మూడు నెలలు దాటినా నేటికీ రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయక పోవడం దుర్మార్గమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 35 వేల మంది రైతులు 4లక్షల టన్నులు మామిడి, సరఫరా చేసిన నేపథ్యంలో 15 రోజుల్లోగా బిల్లు చెల్లించాలని నిబంధనలు ఉన్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు(రూ.8, 4) రూ.12 కిలోకు అమలు చేయని నేపథ్యంలో నేటికీ సియం, వ్యవసాయశాఖా మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేల హామీలు మేరకు ఒక ఫ్యాక్టరీ పైన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటిని వారు ప్రశ్నించారు. ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు సైతం మరిచారానని వారు ప్రశ్నించారు. జిల్లా యంత్రాంగం సైతం 35 వేలాది మంది రైతుల ప్రయోజనాల కన్నా 35 ఫ్యాక్టరీలకు వైపే మొగ్గు చూపుతుండడం రైతులంటే ప్రభుత్వానికి ఎంత అలుసో బోధపడుతోందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలు అటు ఫ్యాక్టరీలు, ర్యాంపులు కిలో తోతాపూరి రకానికి రూ.8లు చొప్పున ప్రభుత్వం రూ.4లు చొప్పున రూ.480 కోట్లు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30లోగా చెల్లించకుంటే అక్టోబర్ నెలలో ప్రత్యక్ష ఆందోళనకు సంసిద్ధం కావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. మామిడి రైతుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, హేమలత, నాయకులు సి.మునీశ్వర్ రెడ్డి, కె.మునిరత్నం నాయుడు, ఎ.ఉమాపతి నాయుడు, పి.భారతి, బి.మురళి, ఎం.లవ కుమార్‌రెడ్డి, కె.హరిబాబు, చంద్రమౌళి రెడ్డి, కె.సురేంద్రన్, పిఎల్.సంజీవరెడ్డి, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం వాహన కాన్వాయ్ ట్రయల్ రన్



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రేణిగుంట విమానాశ్రయం నుండి భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రికి చెందిన వామన కాన్వాయ్ తిరుమల వరకు ట్రయల్ రన్ జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుపతి మీదుగా తిరుమల వరకుభద్రతా కవచం ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్లలో ప్రత్యేక పోలీస్ పార్టీలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. శేషాచల అడవి ప్రాంతాలను సిబ్బంది జల్లెడ పట్టి పరిశీలించారు. మార్గ మధ్యంలోని వంతెనలు, భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలలో యాంటీ సబొటాజ్ చెకింగ్ నిర్వహించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల సహాయంతో కాన్వాయ్ మార్గాన్ని నిరంతరం పర్యవేక్షించారు. ట్రాఫిక్ పోలీస్ విభాగం వాహనాల కదలికలపై ప్రత్యేక నియంత్రణ విధించి, కాన్వాయ్ సమయాల్లో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించడానికి రెస్క్యూ టీములు, వైద్య బృందాలు, అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎటువంటి లోపం చోటు చేసుకోకుండా పోలీసులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

భౌతిక శాస్త్రంలో వర్క్‌షాప్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం, ముంబైలోని రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా స్పెక్ట్రోస్కోపీ ఫండమెంటల్స్, పొటెన్షియల్ అప్లికేషన్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. ఎస్వి విశ్వవిద్యాలయం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ దివంగత ప్రొఫెసర్ ఎస్.వి.జె.లక్ష్మణ్ 92వ పుట్టినరోజు సందర్భంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించబడిందన్నారు. ఈ వర్క్‌షాప్‌ను నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ.శ్రీనివాసరావు, ఎస్.వి.విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.మురళి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ టి.సుధ ప్రారంభించారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఎలక్ట్రాన్, ఫోటాన్ ప్రాముఖ్యత, నేటి ఆప్టికల్ టెక్నాలజీకి అవి ఎలా ముఖ్యమైనవో తెలిపారు. ప్రొఫెసర్ పి.మురళి పాత, నేటి విద్యా వ్యవస్థల మధ్య తేడాలు, ప్రయోజనాలను హైలైట్ చేశారు. సెమీకండక్టర్లు, ఫైబర్ ఆప్టిక్ కమ్యూనికేషన్‌పై ఆధారపడి ఆధునిక కంప్యూటర్లు ఎలా పనిచేస్తున్నాయో ప్రొఫెసర్ టి. సుధ హైలైట్ చేశారు. కార్యదర్శి డాక్టర్ ఎం.ఎల్.పి.రెడ్డి, రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.కె.జయశంకర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ మాజీ రీజినల్ జాయింట్ డైరెక్టర్, వాయల్పాడులోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, ఎస్వీయు భౌతిక శాస్త్ర విభ్గాగాధిపతి ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజు, ఫోటోడైనమిక్ థెరపీ, ఫండమెంటల్స్, స్పెక్ట్రోస్కోపీ మరియు లేజర్ల అనువర్తనాలు నేటి సైన్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్, పర్యావరణ అనువర్తనాలను శాసిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్రాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సిహెచ్ఓల ఆందోళన



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి జిల్లా విలేజ్ హెల్త్ క్లినిక్‌లో పని చేస్తున్న సిహెచ్ఓలను నారావారి పల్లె టాటా డిఐఎన్‌సిలో పని చేయాలని, అందుకోసం చిత్తూరు జిల్లా కుప్పం డిఐఎన్‌సి సెంటర్‌లో ట్రైనింగ్ కొరకు పంపించడం జరిగింది. ట్రైనింగ్ అయ్యాక కుప్పంలో మాత్రమే పని చేయాలని ట్రైనర్ చెప్పడంతో, సదరు డిఐఎన్‌సిల ఇబ్బందులను తెలియపరచి తిరిగి వచ్చి డియంహెచ్ఓ, కలెక్టర్‌కి విన్నవించారు. ఇందుకు వారు మీరు అక్కడే ఉండి పని చేయాలని తెలిపారు. తిరుపతి జిల్లా డిఐఎన్‌సి సెంటర్‌లో పని చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని, కుప్పంలో చేయలేని గత 2 రోజులుగా డిఎంహెచ్ఓ ఆఫీస్ ముందు సిమెచ్ఓలు ధర్నా చేస్తున్నారు. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సరయిన పరిష్కారం వచ్చే వరకు పోరాటాలు కొనసాగుతాయని తిరుపతి ఎపిఎన్‌జిజిఓ ప్రెసిడెంట్ సురేష్ బాబు, జిల్లా సిఐటియు సెక్రెటరీ జయ చంద్ర, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ జెఎసి ఛైర్మన్ నాగ వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం బుజ్జి కుమార్, ఎపియంసిఎ రాష్ట్ర సెక్రెటరీ సందీప్ కుమార్ ,జిల్లా ఎపియంసిఎ నాయకులు తెలిపారు.

ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్-2025



ప్రజాశక్తి - క్యాంపస్ : యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన యుఎస్ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ - 2025లో ఆర్‌కే గ్రూప్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారు. చిత్రలేఖనం, ఇంగ్లీష్ స్పీచ్, గ్రూప్ డ్యాన్స్, డ్రామా, సైన్స్ ఫెయిర్ వంటి విభాగాల్లో విద్యార్థులు తమ సృజనాత్మకత, నైపుణ్యం, సమన్వయాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయి వేదికలపై ప్రతిభ చాటుకోవడం గర్వకారణమన్నారు. సంస్థ డైరెక్టర్ ఆర్.కె విమల మాట్లాడుతూ వేద హర్షిత, గ్రూప్ డాన్స్‌లో వేద గ్రూప్ మనుశ్రీ, వేద, అమృత వర్షిణి, ఇతర అంశాలలో నరసింహారెడ్డి, జస్వంత్ పుణీత్, దర్శన్, ఆర్.జస్వంత్, హేమంత్ రెడ్డి తదితరులు డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కె.వి.యన్. కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. అప్పుస్మ నాయకులు డాక్టర్ విశ్వనాథ రెడ్డి,అప్పుస్మా జోన్ -4 ప్రెసిడెంట్, రవీంద్రనాథ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, విశ్వచందన్ రెడ్డి అన్నమయ్య డాన్స్ అకాడమీ డాక్టర్, శ్రీరామ్ బాబు తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

బ్రహ్మోత్సవ శోభ..



సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న బొజ్జల రిషితా రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు): మండల పరిధిలోని లింగంనాయుడుపల్లికి చెందిన శివకుమార్‌కు మంగళవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 4,76,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యల్లమ్మకు గజ వాహనం



ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో వెలసిన శ్రీ మూలస్థాన యల్లమ్మ అమ్మ వారికి దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శాశ్వత ఉభయ దారులుఎల్. రాజగోపాల్ శెట్టి వారి కుటుంబ సభ్యులతో కలిసి వెండి గజవాహనాన్ని అమ్మవారికి బుధవారం సమర్పించనున్నారు.



లక్ష్మీకాంతమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

లక్ష్మీకాంతమ్మకు నివాళి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలం లోని టిడిపి మాజీ బీసీ సెల్ అధ్యక్షులు కేతులసీ రామ్ యాదవ్ సతీమణి కె లక్ష్మీ కాంతం మృతి చెందా రు. మండల టిడిపి అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, పలువురు నాయకులు లక్ష్మీకాంతం మృత దేహానికి నివాళు లర్పించారు. తులసీరామ్ యాదవ్‌ను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి మోహన్ మురళి, నియోజకవర్గ నాయకులు హరీష్ యాదవ్, సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ చెంగల్రాయలురెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు చంద్ర బాబు రెడ్డి, పార్లమెంటు వాణిజ్య విభాగ కార్యదర్శి వెంకట రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం

- శ్రీవారి కల్యాణోత్సవానికి భారీ ఏర్పాట్లు
- పోస్టర్లు ఆవిష్కరించిన కడా పీడీ

ప్రజాశక్తి- కుప్పం:

కుప్పం మండలం పరమసముద్రం బేటరాయ స్వామికొండపై నెలకొని ఉండు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో అక్టోబర్ 4న శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడు సైతం టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీవారి కల్యాణోత్సవం కార్యక్రమానికి భారీ ఏర్పాటు చేస్తున్నారు. శ్రీవారి కల్యాణోత్సవానికి సంబంధించిన పోస్టర్లను కడ పిడి వికాస్ మర్మత్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, పికేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో చైర్మన్ ప్రతాప్, కడా అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్‌కుమార్, కుప్పం ఆర్డీవో శ్రీనివాసరాజు, డిఎస్‌పి పార్థసారథి, ఎఫ్ఆర్ఓ జయశంకర్ ఆవిష్కరించారు. శ్రీవారి కల్యాణోత్సవంకు సంబంధించిన ఏర్పాట్లపై కడ పీడీ వికాస్ మర్మత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీవారి కల్యాణోత్సవం సందర్భంగా ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని పీడీ పేర్కొన్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా సుమారు 40వేల మంది భక్తులు పాల్గొంటారని అధికారులు భావిస్తున్నారు దీంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా స్వామివారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టిటిడి ఆధ్వర్యంలో జరిగే శ్రీవారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, నాయకులు సంతోష్, వల్లప్ప, శివ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించండి

ప్రజాశక్తి- యాదమరి:

బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించాలని ఎంపీడీవో పెంచల వీరేంద్ర తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల సిబ్బందికి పి4 అంశంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కె.పెంచల వీరేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో ఆర్.రామచంద్ర ఏఎస్ఓ టిఎన్. ఉదయ శంకర్, సివి ఏపీటీం నుంచి నరసింహారెడ్డి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పి4పై ఇచ్చిన నియమావళి ప్రకారంగా మ్యాపింగ్ చేయడం, తద్వారా బంగారు కుటుంబాల వారి అవసరాలను పూర్తిస్థాయిలో నెరవేర్చి బంగారు కుటుంబాలను మరింత అభివృద్ధిలోనికి తీసుకురావడానికి సచివాలయ సిబ్బంది అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. మహిళ సంరక్ష కార్యదర్శి ఎస్.రేష్మ, డిజిటల్ అసిస్టెంట్ జగదీశ్వర్‌రావు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి సచివాలయ సిబ్బందికి పి4 సంబంధించిన ఎస్ఓపి పై శిక్షణ ఇచ్చారు.

ప్రకృతి వ్యవసాయంపై విస్తృత అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి):

ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సమన్వయంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రకృతి వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించేలా విశ్వవ్యాప్తి చేయడం వ్యవసాయన్ని లాభదాయకంగా స్థిరంగా, వాతావరణన్ని తట్టుకోగలిగేలా చేయడం ప్రతి ఒక్కరికి సురక్షితమైన ఆహారాన్ని అందించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రాబోయే తరాలకు నీటిని సంరక్షించడం ఈ ప్రకృతి వ్యవసాయం ముఖ్య ఉద్దేశాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో అనుకూలమైన పద్ధతులు ద్వారా రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో పాడి రైతులను అభివృద్ధి చేయడానికి, పశుగ్రాసం పెంచడానికి సహజ, సేంద్రియ వ్యవసాయ విధానాల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, గ్రామ, మండల స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పెంపొందించడానికి కృషి చేస్తున్నదని, వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన, పశు సంవర్ధక శాఖలు, డిఆర్‌డిఏ, కృషి విజ్ఞాన కేంద్రాలు, గ్రామ పంచాయతీ, ఎంఎంటి (ఫార్మర్ మాస్టర్ ట్రైనర్), సిఆర్‌పిలు భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ పొందిన సిబ్బంది గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అప్పుడు మాత్రమే రైతులు ముందుకు వస్తారన్నారు. జిల్లాలో వరి, వేరుశెనగ, కాయగూరలు ప్రధాన పంటగా ఉందని, వీటిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించేలా చూడాలన్నారు. వ్యవసాయ భూమిలో అధిక శాతం కృత్రిమ ఎరువులను వాడడం ద్వారా భూసారం తగ్గుతుందన్నారు. సీజన్‌ను బట్టి పంటలను మార్చడం, ఒకే పంట పొలంలో వివిధ రకాల పంటలను వేయడం ద్వారా భూసారం తగ్గుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండే పంటలు వర్షాభావ పరిస్థితులను సైతం తట్టుకుని పెరుగుతాయన్నారు. గ్రామాల్లో కనీసమైన ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. శిక్షణా తరగతులు ద్వారా ప్రాథమికంగా ఎంఏఓలు, ఎంహెచ్ఓలు, మండల స్థాయి అధికారులు సిబ్బంది

ఫలితాలు సాధించిన రైతులను సన్మానించిన కలెక్టర్

ప్రకృతి వ్యవసాయ విధానం, లాభాలు, మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకున్నప్పుడే గ్రామ స్థాయిలో అవగాహన పెంచగలరని అన్నారు. వ్యవసాయ శాఖ గ్రామ పంచాయతీ, డిపిఎం, రైతులతో సమన్వయం చేసుకుని ప్రకృతి వ్యవసాయ క్లస్టర్‌లను ఎంపిక చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఆర్ఎస్‌కేలను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రతి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శిక్షణా తరగతులకు తప్పక హాజరు అయ్యేలా చూడాలన్నారు. అంతకు మునుపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జి.వాసు మాట్లాడుతూ జిల్లాలో 35211మంది రైతులు 34633 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని, అదేవిధంగా జిల్లాలో 260 క్లస్టర్లలో ఎన్ఎంఎంఎఫ్ ద్వారా ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకు వెళ్లాలని ప్రణాళిక చేశామన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించిన, సోమల వెంకట సుబ్బరాజు, ఎస్.నరేంద్ర, చందు కుమార్, సుజాత, సుమతి, నాగరాజు, చంగల్ రెడ్డి, మహేష్, కవిత రైతులను జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలతో శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో రాయలసీమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వ్యవసాయశాఖ అధికారులు ఉద్యానశాఖ డీడీ మధుసూదన్ రావు, డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ఆరిఫ్, సెరికల్చర్ జీడి పద్మావతి, డ్వామా పీడీ రవికుమార్, వ్యవసాయ జెడి.మురళీకృష్ణ, అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతర పారిశుధ్య నిర్వహణ: ఎంపీడీవో

ప్రజాశక్తి-పెద్దపంజాణి: గ్రామాల్లో నిరంతర పారిశుధ్య నిర్వహణ తప్పనిసరి అని ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముత్తుకూరు, కరసనపల్లి, పెద్దవెలగటూరు, అప్పిన పల్లి, శంకర్రాయల పేట, శివాడి, నిడిగుంట గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను, మంచినీటి ట్యాంక్‌ల శుభ్రత, క్లోరినేషన్ పనులను, తడి చెత్త- పొడి చెత్త సేకరణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'పారిశుధ్యంలో నిర్లక్ష్యం వహించకూడదని తాగునీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, దుకాణాలు, హోటల్స్ వద్ద తప్పనిసరిగా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపిడివో బాలాజీ

తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శివాడిలో మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ ఎంపీడీఓ శారదా దేవి, పంచాయతీ కార్యదర్శులు పద్మనాభ రెడ్డి, రామాంజులు పాల్గొన్నారు.

పలమనేరు ఎలిఫెంట్ హబ్ సందర్శన

ప్రజాశక్తి-పలమనేరు: చిత్తూరు జిల్లా నూతన జిల్లా అటవీ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జి సుబ్బరాజు మొదటిసారి పలమనేరు ఫారెస్ట్ కార్యాలయం, పలమనేరు ఎలిఫెంట్ హబ్, గజారామంను మంగళవారం మధ్యాహ్నం సందర్శించారు. ముసలమడుగు వద్ద వున్న ఎలిఫెంట్ హబ్ వద్ద వున్న కుంకి ఏనుగులను వాటికి అందిస్తున్న ఆహారం, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం మామడుగు వద్ద వున్న గజారామం వద్ద ఉన్న నర్సరీని, ఫారెస్ట్ మీటింగ్ హాలు మొదలలైన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ సుబ్బరాజు మాట్లాడుతూ పలమనేరు పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా ఏనుగుల సమస్య ఉన్నందు వల్ల మొట్టమొదట పలమనేరు అటవీ ప్రాంతంలో ఏనుగుల క్షేత్రంను సందర్శించామని భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ముసలిమడుగులోని ఎలిఫెంట్ హబ్, ముడి



పరిశీలిస్తున్న డిఎఫ్‌వో సుబ్బరాజు

వారి పల్లి నగర వనం, మామడుగు వద్ద వున్న గజారామంలో సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చిన అనంతరం సందర్శకుల నిమిత్తం అందుబాటులోకి తీసుకుని రానున్నామని అందుకోసం ఎస్డిఎఫ్ఓ ఎఫ్ఆర్ఓలకు తగు సూచనలు ఇచ్చామన్నారు. ఆయనతో పాటు పలమనేరు ఎస్‌డిఎఫ్ఓ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ ఆర్ నారాయణ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల శ్మశాన వాటిక కబ్జా

దళిత సంఘాల ధర్నా

ప్రజాశక్తి- పుంగనూరు:

దళితుల శ్మశానవాటిక కబ్జా చేశారని తమ భూమి తమకే కేటాయించలని దళిత సంఘాలు ఆందోళన నిర్వహించారు. తోపుమఠం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరనత్తం పంచాయతీ తోపుమఠం సమీపంలో దళితుల శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేశారని దీనిపై అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రూరల్, అర్బన్ ప్రాంతంలో ఎక్కడ స్థలం కనపడితే అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థలాలు కబ్జాలు చేస్తున్నారని చివరికి దళితుల శ్మశాన వాటికను కూడా వదలడం లేదని అన్నారు. తమ భూమి తమకే కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఈ సందర్భంగా నిలదీశారు. సంఘటనను గమనించిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ సుబ్బరాయుడు బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని



ధర్నా నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.అనంతరం తహశీల్దార్ రాముకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, రాజా, కుమార్, సంఘ సభ్యులు నాగరాజు, చిన్న రామయ్య, బాల, మంజులమ్మ, వసంతమ్మ తోపుమఠం మహిళలు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే ధ్యేయం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మమిళల ఆరోగ్యమే ధ్యేయమని డాక్టర్లు అరుణ్ కుమార్, పద్మావతి పేర్కొన్నారు. గంగి నాయనపల్లిలో స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ చంద్రశేఖరరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, హెచ్ఇ ఓ కాంతమ్మ, సెక్రటరీ సాయితేజ రాజారెడ్డి, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఎస్ఆర్ పురం లో

ఎస్ఆర్ పురం : స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ జయలక్ష్మి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వైద్యాధికారి సమన్ రెహమాన్ స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మంగళవారం నెలవాయి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ డాక్టర్లతో మహిళలలు, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సిడి స్క్రీనింగ్, కేన్సర్ స్క్రీనింగ్, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశాలు ఎం.ఎల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని యూపీఎస్సీ పాతపేటలో మంగళవారం ఉదయం స్వస్థనారిబిబి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో స్పెషలిస్ట్ డాక్టర్లచే చెక్ అప్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేఖ, డాక్టర్ యుగంధర్, డాక్టర్ ప్రవీణ్ మీనాక్షి ,మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, సిడిపిఓ ఉమారాణి ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్లు బిఆర్‌సి కుమార్, సుబ్రహ్మణ్యం గౌడ్, బిజెపి ప్రభాకర్ పలమనేరు పట్టణ ప్రజలు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవగాహన అవసరం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఆరోగ్య పరిరక్షణకు ప్రజలు శ్రద్ధ తీసుకోవాలని పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మురళి అన్నారు. మంగళవారం మండలంలోని అప్పినపల్లెలో రక్త పరీక్షలు, షుగర్ కి పరీక్షలు, బి పి, డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించారు. కేన్సర్ పైన అవగాహన, స్క్రీనింగ్ చేశారు. అందరికీ ఆరోగ్య సలహాలు, మంచి పోషక ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. సీజనల్ వ్యాధులు, చర్మ వ్యాధులు గురించి వివరించడం మరియు మాత్రలు, సిరప్స్ , ఇతర మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్ పీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అద్భుత కళాఖండాల నిలయం లేపాక్షి

■ ఆకట్టుకుంటున్న కళాఖండాలు
■ పర్యాటకుల మెప్పు పొందుతున్న వైనం



ప్రజాశక్తి-తిరుపతి సిటి: అద్భుత కళాకండాలకు నిలయంగా లేపాక్షి విక్రయశాల నిలుస్తోంది. చేనేతవృత్తుల కళాకారుల చేతినుంచి జాలువారిన అనేక అపూర్వ ప్రతిమలను ఇక్కడ విక్రయిస్తున్నారు. దేశ విదేశాలనుంచి తిరుమలకు వచ్చే యాత్రికులు, పర్యటకుల మెప్పు పొందుతూ తిరుమలలోని లేపాక్షి ప్రదర్శన, విక్రయశాల అందర్ని ఆకట్టుకుంటుండడం గమనార్హం.

పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు వస్తే ఏదో ఒకటి గుర్తుగా కొనుగోలు చేసి తీసుకెళ్లి ఇంట్లో పెట్టుకోవడం ప్రజలకు అలవాటు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పర్యటన గుర్తుగా భక్తులు కొనుగోళ్లు చేస్తుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియాన్ని ఏర్పాటు చేశారు. తిరుమలకు వచ్చే బక్తులు మాత్రం లేపాక్షిలో వస్తువులు కొనేందుకు ప్రాధాన్యం ఇస్తుంటారు. చేతి కళారూపాలకు లేపాక్షి బ్రాండ్‌గా మారిపోయింది. వీరి దుకాణాలు తిరుపతి, శ్రీగోవిందరాజు స్వామి ఆలయం వద్ద, తిరుమల, షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్ ఎంపోరియాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి రైల్వేస్టేషన్ వద్దనున్న విష్ణు నివాసం, తిరుపతి సెంట్రల్ బస్టాండుకు ఎదురుగా ఉన్న శ్రీనివాసం కాంప్లెక్స్‌ల్లో లేపాక్షి బ్రాంచిలు నెలకొల్పారు. ఇక్కడ కొయ్యతో తయారు చేసిన కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. చేతితో తయారు చేసిన ఈ శిల్పాల్లో జీవకళ ఉట్టిపడడంతో వాటి కొనుగోలుకు పర్యటకులు ఆశక్తి చూపుతున్నారు. వెంకటేశ్వరస్వామి ప్రతిమలు తయారు చేసి అమ్మడం వీరి ప్రత్యేకత. తిరుపతి, శ్రీకాళహస్తికి చెందిన బాలాజీ, సుబ్రమణ్య ఆచారి, ఉడ్ కార్వింగ్‌లో నైపుణ్యం కలిగిన వ్యక్తులు. వీరి ద్వారా అడుగు నుంచి 10 అడుగులు ఎత్తు వరకు న్న బొమ్మలను తయారుచేయించి, లేపాక్షిలో ఉంచి అమ్ముతున్నారు. టేకు, వేప, రోజ్ ఉడ్, ఎర్రచందనంతో తయారు చేసిన ఈ ప్రతిమలు 2,500 రూపాయల నుంచి 6 లక్షల రూపాయల వరకు ధర పలుకుతుంటాయి. వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం, కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి, మహావిష్ణు, శ్రీకృష్ణుడు, సత్యమభామ, రాధాసమేత గోపాలుడు, నటరాజుస్వామి, శ్రీదేవి, భూదేవిలతో కూడిన శ్రీనివాసుడు. మహాశివుడు, నంది, గరుడపక్షి, నెమలి, ఏనుగులు, గుర్రాలు, కుందేళ్లు, జింకలు, పులి, సింహం వంటి జంతువుల ఆకృతులను తయారు చేసి విక్రయిస్తారు. ఇతరాత్ర దేవుళ్ల విగ్రహాలను సైతం డిమాండును బట్టి తయారు చేస్తారు. వినియోగదారుల అభిరుచులను బట్టికూడా వివిద రకాల దేవతామూర్తుల కళాఖండాలను తయారు చేస్తారు. కొనుగోలుదారుడు కోరితే వాటిని లేపాక్షి సిబ్బంది స్వయంగా డెలివరీ ఇస్తారు. ఇక్కడ కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, ఆర్టిఫిషియల్ జ్యువెలరీ, ఇత్తడి వస్తువులు, మెటల్ జ్యూవెలరీ, వివిధ దేవాతామూర్తుల చిత్రపటాలు విక్రయిస్తారు. వీటితో పాటు గద్వాల, సిద్దిపేట, పోచంపల్లి, వెంకటగిరి, ఉప్పాడ, మంగళగిరి, బెనారస్ చీరలు, కోటా, కంచి చీరలు, మధురై, నారాయణపేట, చీరాల, కలంకారీ, చెందానీ చీరలతో పాటు నిర్మల్ పెయింటింగ్, చేతి అల్లికలు, బ్లాక్ మెటల్ అర్నమెంట్స్ కాస్టింగ్, డ్రస్ మెటీరియల్, కలంకారి వస్త్రాలు సైతం విక్రయాలకు ఉంచుతారు. ప్రత్యేకించి వీరి వద్ద ఎక్కడా లభించని పూజా సామాగ్రి వస్తువులు దొరుకుతాయి. తిరుమల, లేపాక్షి ఎంపోరియంలో సుమారు 40 మంది విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం సామాన్య భక్తుల నుంచి సినీనటులు, రాజకీయ నేతుల, పారిశ్రామికవేత్తలతో లేపాక్షి దుకాణాలు కళకళలాడుతుంటాయి. చేనేత హస్త కళల ప్రదర్శన, అమ్మకాలు ఎక్కడక జరిగినా లేపాక్షి ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు నిర్వహిస్తారు. వీటికి స్థానికంగా కూడా మంచి డిమాండు ఉంది. ఏవైనా శుభకార్యాల సమయంలో



లేదా స్నేహితులకు బహుమతులు ఇవ్వాలనుకునే వారు వీరి వద్ద వస్తువులను కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాల్సి ఉంది. చేనేత కళాకారులను ప్రోత్సహిం చడం వల్ల మంచి మంచి కళాకండాలే కాకుండా స్వచ్ఛమైన సహజసిద్ధమైన వస్తువుల వినియోగం సైతం పెరుగుతుం ది. ప్రతి ఒకరు లేపాక్షిని సందర్శించాలి. వివరాలకు 0877 2277246 ఫోన్ నెంబరును సంప్రదించాలి.

చేనేత కళలను ఆదరించండి

చేనేత కళాకారులు స్వయంగా చేతితో తయారు చేసిన వస్తువులను వినియోగించి చేనేత కళలను ఆదరించి, కళాకారులను ప్రోత్సహించాలి. ప్రతికళాకారుడు తమ చేతితో చెక్కలకు, కొయ్యలకు ప్రాణంపోస్తారు. అపూర్వమైన శిల్పాలను చూసిన వెంటనే తీసుకోవాలనే ఆశకర్షణీయంగా చేనేత కళాకారులు తమ ప్రతిభను చూపుతారు. 1982లో హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేసన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. తాము కూడా క్రాఫ్ట్ బనరాస్ ఎగ్జిబిషన్, మేళా, ప్రదర్శన, విక్రయాలను ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో క్రమతప్పకుండా ఏర్పాటు చేసి, వివిధ స్టాల్స్ ద్వారా పలు రాష్ట్రాలనుంచి చేనేతవృత్తి కళాకారులు తయారు చేసి, తీసుకొచ్చిన వస్తువులను విక్రయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే హ్యాండీక్రాఫ్ట్‌కు మంచి డిమాండ్ ఉంది. చేనేత వస్తువులను ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలి.

-బి.పి.వెంకటేశం, లేపాక్షి ఎంపోరియం మేనేజరు, తిరుమల.

పార్కులో ఆట వస్తువులు మార్చండి: సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న మున్సిపల్ పార్కు, మంచాల వీధిలో, నగర నడిబొడ్డులో ఉంది. ఈ పార్కు గతంలో అమర రాజా ఫ్యాక్టరీ వారు రాజన్న పార్క్ అనే పేరు పెట్టి దానికి కావలసిన ఆట వస్తువులను, ఇతర సౌకర్యాలు కల్పించారు. మధ్యలో వాళ్ళు ఆ బాధ్యత నుంచి విరమించు కోవడంతో మున్సిపల్ కార్పొరేషన్ వారే పార్కు నిర్వహణ చూస్తున్నారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఈ పార్కులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పార్క్‌లో పిల్లలు ఆడుకునే వస్తువులన్నీ పాడైపోయి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఆట వస్తువులను మార్పు చేసి పిల్లలకు సౌక ర్యంగా ఏర్పాటు చేయ చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారుల మీద ఉందని తెలిపారు. పార్కు చుట్టు నడకదారి మట్టితో ఏర్పాటు చేయాలని కోరారు. పార్క్‌లో లైట్లు తగిన సంఖ్యలో లేకపోవడంతో ఈ పార్క్ సాయంత్రం 6 గంటల వరకే నిర్వహిస్తున్నారని, చాలా మందికి అసౌకర్యంగా ఉందని తెలిపారు.. అసాంఘిక కార్యకలా పాలకు నిలయంగా మారుతోందని ఆరోపించారు. కనీసం రాత్రి 9 గంటల వరకు పార్కు నిర్వహించాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారని తెలిపారు. పార్క్‌లో చెత్తకుండీలు ఉన్నాయని, వాటిని బయటికి మార్చాలన్నారు. చుట్టుపక్కల కూడా పరిశుభ్ర వాతావరణం కల్పించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.



పార్కును పర్యవేక్షిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

సమగ్ర పంటల యాజమాన్యంతో రైతుకు లబ్ది

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సమగ్ర పంటల యాజమాన్యంతోనే రైతులకు ఆదాయం చేకూరుతుందని, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు. పుత్తూరు, అమరం కండ్రిగలో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం,(డాట్ సెంటర్) కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. రామకృష్ణారావు, సహాయ వ్యవసాయ సంచాలకులు, పుత్తూరు, లక్ష్మీదేవి, మండల వ్యవసాయ అధికారి, పుత్తూరు, ఎస్. కోదండయ్య, రైతు సేవా కేంద్రం, అమరం కండ్రిగ, వి.హెచ్.ఎ.లు ప్రియాంక, మునెమ్మ, ఎస్. వి. వ్యవసాయ కళాశాల, రావే విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

ఏహెచ్‌ను ఆలయానికి అనుసంధానించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తూర్పు మండలాల పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి అనుసంధానిస్తే మరింత అభివృద్ధి సాధ్యపడుతుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. టిటిడి తరహాలో ఏరియా ఆసుపత్రిని శ్రీకాళహస్తీశ్వరాలయం దత్తత తీసుకొని అభివృద్ధిపరిస్తే తూర్పు మండలాల్లో ఉన్న నిరుపేద ప్రజానీకానికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించే అవకాశాలు ఉంటాయని వివరించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు. గ్రామాల్లో చెత్తను శుద్ధి చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు 6 నెలలుగా వేతనాలు అందకుపోవడం బాధాకరమన్నారు. పాడి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినీ గోకులాల నిర్మాణాలు పూర్తయినా ఇప్పటి వరకు నిధులు జమ కాలేదని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో బిల్లులు అందక పేదలు అల్లాడిపోతు న్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయి బిల్లులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీకి మరో వంద మంది పారిశుధ్య కార్మికుల అవసరం ఉందనీ, ఆ లోటును పూడ్చాలని కోరారు.

ఎన్నికల జాబితా అనుసంధానం పూర్తి చేయండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 2002 సంవత్సరపు ఓటర్ జాబితాతో, 2025 జాబితాను ఈ నెల 26 లోపు అనుసంధానం చేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బి.ఎల్. ఓ లను ఆదేశించారు. 2002 సంవత్సరపు ఓటర్ జాబితా తో 2025 జాబితా అనుసంధానం చేసే విధానంపై స్థానిక కచ్చపి ఆడిటోరియంలో మంగళవారం బి.ఎల్. ఓ.లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బి.ఎల్.ఓ.లకు 2025 జాబితాలో 35 సంవత్సరాలు నిండిన వారి జాబితాను ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని సరిపోల్చుకుంటూ ఎవరెవరు ఎక్కడ ఉన్నారనేది గుర్తించాలన్నారు. పి4 సర్వే పై సచివాలయ కార్యదర్శులకు డిజిటల్ శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ రవి, తహసీల్దార్ సురేష్ బాబు, సిబ్బంది, బి.ఎల్.ఓ లు ఉన్నారు.

ఓటర్ లిస్ట్ ధ్రువీకరించండి

ప్రజాశక్తి - వాకాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలు, తిరుపతి జిల్లా కలెక్టర్ సూచన మేరకు వాకాడు మండలం తాసిల్దార్ ఇక్బాల్ బిఎల్‌పిఓలతో సమావేశం నిర్వహించారు. 2002 నుండి 2025 వరకు ఓటర్ లిస్టును పరిశీలించి ధ్రువీకరించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అఖిల్, బూతు స్థాయి అధికారులు, సూపర్వైజర్లు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గిరి బలిజ జీవో రద్దు చేయండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి, ఎయిర్ బైపాస్ రోడ్డు, ఆర్డీఓ కార్యాలయంలో రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆద్వర్యంలో ఆర్డీఓకు గిరిబలిజ జీఓ రద్దు చేయాలని వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30% పైగా బలిజ కాపు సమూహాలు ఎటువంటి రిజర్వేషన్లు లేక, అటు రాజకీయంగా అణిచివేతకు గురై ఉన్న తరుణంలో ఇలాంటి చిన్న కులాలను బలిజల పేరుతో కలుపడం బలిజలను అవమానమేనన్నారు. బలిజ కులానికి అణగారిన వర్గానికి చెందిన దొమ్మరి కులాన్ని గిరి బలిజగా పేరు మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బలిజ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఈ జీవో రద్దుచేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వినతి అందుకున్న ఆర్డిఓ రామ్మోహన్ సానుకూలంగా స్పందించి సమస్యను పై స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరణి కుమార్, కేఆర్ సుబ్రహ్మణ్యం, వాసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు మరమ్మతు చేయాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలం, తడుకు పంచాయతీ పరిధి, తడుకు వద్ద కల్వర్టు మరమ్మతులకు గురి కావడంతోఐదు గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆటోలు, బైకులు, ట్రాక్టర్లు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండటంతో ప్రజలు అవస్తలు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మందయ్య, సుబ్రమణ్యం, చెంగలరాయులు, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

ఊర్లకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :దసరా సెలవుల సందర్భంగా ఊర్లకు బయలుదేరే పుత్తూరు పట్టణ, గ్రామీణ ప్రజలు తమ ఇళ్ల భద్రతపై ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పుత్తూరు ఎస్.ఐ ఓబయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మీడియాతో దొంగతనం జరిగిన తరువాత ఇబ్బంది పడటం కన్నా, ముందే జాగ్రత్తలు తీసుకోవడం మేలని తెలిపారు. ఊర్లకు వెళ్లేముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంట్లో విలువైన వస్తువులు ఉంచుకోవద్దని సూచించారు.

మహిళల ఆరోగ్యంతోనే కుటుంబ క్షేమం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మహిళలు ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి తెలిపారు. ప్రాజెక్టు మున్సిపాలిటీ పరిధిలోని మహిళలు ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంటే ఆ కుటుంబం, గ్రామం బాగుంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పేర్కొన్నారు. స్వస్థ నా రీ స్వశక్తి పరివార్ ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా మంగళవారం గొల్లపల్లి గ్రామంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ సుభాషిణి, రజిని కుమారి రాజేశ్వరి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరులో మంగళవారం ఉదయం నుంచి దాదాపు పది మెడికల్ షాపుల్లో తిరుపతి డ్రగ్ ఇన్స్పెక్టర్ రీతు తనిఖీలు నిర్వహించారు. మెడికల్ షాపు యజమానులకు పలు సూచనలు చేశారు. వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, కాలం చెల్లిన మందులను తొలగించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సూచించారు. షాపులో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తగిన పిస్క్రిప్షన్ లేనిదే మందులు, మత్తు కలింగిచే మందులు విక్రయించరాదని తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :పుత్తూరు ప్రభుత్వ ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో మంగళవారం హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష లేకుండా జీవించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కలైవాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుజాడ జయంతి

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట జి.యం. వీధి లోని పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద జన విజ్ఞాన వేదిక, మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం గురుజాడ అప్పారావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా వికాస వేదిక కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ.. యువత గురజాడ అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కుప్పస్వామి, ఐద్వా మండల అధ్యక్షురాలు భారతి, మండల కార్యదర్శి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - వాకాడు:వాకాడు మండల తహశీల్దార్ ఇక్బాల్‌ను తిరుపతి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి, వాకాడు మండల వైసిపి నాయకుడు కొడవలూరు దామోదర్ రెడ్డి, జడ్పిటిసి రౌతు రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. వాకాడు మండలంలోని రెవెన్యూ సమస్యల గురించి వివరించి నిరుపేద ప్రజలకు న్యాయము చేయాలని కోరారు.

స్వశక్త్ పరివార్ అభియాన్

ప్రజాశక్తి-కోట: కోట మండలం, తిన్నెలపూడిలో అంగన్వాడీ సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ ఆధ్వర్యంలో మంగళవారం పోషన్ మాహ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాలు గురించి తెలియచేశారు. మహిళలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలును వివరించారు. ఈ కార్యక్రమంలో చెట్టేడు పీహెచ్ సి డాక్టర్ నాగరాజు, ఏ ఎన్ఎమ్‌లు గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'కళ్యాణ మేళా'ను సద్వినియోగం చేసుకోండి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూపొందించిన "లోక్ కళ్యాణ మేళా"ను వీధి విక్రయదారులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పి.డి. జె.ఎ్రాయి పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) తిరుపతి నగర పాలకసంస్థ పరిధిలోని వీధి విక్రయదారులు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పియం స్వనిధి 2.0 లో భాగంగా మొదట విడత 15 వేల రూపాయలు, రెండవ విడత 25 వేల రూపాయలను పెంచి విడుదల చేస్తున్నారని తెలిపారు. వీధి విక్రయదారులు, కుటుంబ సభ్యులకు అక్టోబర్ 2 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేబర్ ఆఫీసర్ శ్రీ రంగనాథ్ మాట్లాడుతూ "లోక్ కళ్యాణ మేళా" అసంఘటిత రంగ కార్మికులు ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సుధారాణి,మెప్మా టి.ఇ.ప్రమీల, సిటీ మిషన్ మేనేజరు లు యస్.కృష్ణవేణి, సోమకుమార్, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ తగదు



ప్రజాశక్తి - వెంకటగిరి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన "అందరికీ ఉచిత వైద్యం, వైద్య విద్య" అనే హామీలను మరచి, ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ కార్పొరేట్ దోపిడీకి తలుపులు తెరిచిందని వెంకటగిరి నియోజకవర్గ పిడిఎస్ఓ నాయకుడు సిహెచ్ పవన్ విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసనగా పిడిఎస్ఓ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 17 వైద్య కళాశాలలను బడా బాబులకు కట్టబెట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వలన పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మధ్యతరగతి ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను, విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మారుస్తుందని విమర్శించారు. పేదలకు వైద్యాన్ని, విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పిడిఎస్ఓ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు తేజ, తిరుమలేష్, శేఖర్, మనోజ్, శివ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో సూక్ష్మజీవుల దినోత్సవం



ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సూక్ష్మవీక్షణ స్టూడెంట్ చాప్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రోబయాలజీ, మైక్రోబయాలజిస్ట్ సొసైటీ ఇండియాతో కలిసి వ్యాస రచన, వక్తృత్వం, పోస్టర్ ప్రెజెంటేషన్‌లపై పోటీలను నిర్వహించడం ద్వారా సూక్ష్మజీవుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి. నరసింహ వైరాలజీ విభాగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులతో సంభాషించి ఎమ్ఎస్ఐ కార్యక్రమాలు, కార్యకలాపాలను చర్చించారు. ముఖ్య అతిథి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ పి. సువర్ణలతా దేవి సూక్ష్మజీవుల దినోత్సవం ప్రాముఖ్యతను తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి. ఉమా మహేశ్వరి దేవి, ప్రొఫెసర్ ఆర్. జయ మాధురి, డాక్టర్ ఎం. వాణి, డాక్టర్ కె. జ్ఞానేశ్వరి డాక్టర్ కె. రుక్మిణి, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరాలకు విశేష స్పందన



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ప్రతి ఒక్కరూ ఆయుర్వేద వైద్య విధానాన్ని అనుసరిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం పేర్కొన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్, ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంయుక్తంగా మంగళవారం స్థానిక వివి మహల్ రోడ్డులోని రవి ఆయుర్వేద వైద్యశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తహసున్నిసాబేగం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వెలుగు చూస్తున్న జబ్బులకు ఆయుర్వేద వైద్యం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో రవి ఆయుర్వేద హాస్పిటల్ తరుపున డాక్టర్ ఎన్. రవికుమార్, డాక్టర్ పి ఎం జోత్స్న, డాక్టర్ కార్తీక్, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ మహీంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి- వరదయ్యపాలెం:10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీసిటీ ఫౌండేషన్, తులసి ఆయుర్వేద ఆసుపత్రి సంయుక్తంగా మంగళవారం శ్రీసిటీలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. శ్రీసిటీ పరిశ్రమల ఉద్యోగులు, పరిసర గ్రామాల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. తులసి ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యులు శివప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యబృందం శిబిరంలో సేవలందించారు. శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య భద్రతకు తాము పెద్దపీట వేస్తామన్నారు. శ్రీసిటీ మెడికల్ సెంటర్ ఆవరణలో శ్రీసిటీ ప్రతినిధులు నిరీషా సన్నారెడ్డి, రమేష్ కుమార్, డాక్టర్ శివప్రసాద్ వివిధ ఔషధ మొక్కలు నాటి జాతీయ ఆయుర్వేద దినం ప్రాధాన్యతను తెలియచేశారు.

ఆరోగ్య భారతానికి పునాది ఆయుర్వేదం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: ఆయుర్వేద వైద్యం ఆరోగ్య భారతదేశానికి పునాది వేస్తుందని, డాక్టర్ చంద్రమౌళి పేర్కొన్నారు. మంగళవారం 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని పుత్తూరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, వృక్షశాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ జై. కోటేశ్వరరావు, ఎస్. పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బిసిడబ్ల్యూయు జిల్లా సదస్సును జయప్రదం చేయండి


మాట్లాడుతున్న బిసిడబ్ల్యూయు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.పి.పోలయ్య

ప్రజాశక్తి - గూడూరు టౌన్: 26న గూడూరు, రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో జరుగనున్న బిసిడబ్ల్యూయు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని బిసిడబ్ల్యూయు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.పి.పోలయ్య పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం, భారత కార్మిక సమైఖ్య సంఘాల జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలయ్య మాట్లాడుతూ సర్క్యులర్ 1214 ను రద్దు చేసి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు. పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడికి తక్షణమే రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు కార్డుకు డిజిటల్ హోదా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సబ్సిడీపై లోన్లు ఇచ్చి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి



ప్రజాశక్తి - గూడూరు టౌన్: నెల్లూరు జిల్లా ఆత్మ వారి సౌజన్యంతో గూడూరు ప్రాంతీయ పశువైద్యశాలలో చెన్నూరు వైద్యశాల వారిచే మంగళవారం గూడూరు మండల పరిధిలో పాడి రైతుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పాడిపశువుల పెంపకం ఆవశ్యకత, పశువులలో వచ్చే వ్యాధుల గురించి, లేగదూడల పెంపకం గురించి గూడూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి.సురేష్ అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గోపి నాయక్ వ్యవసాయ శాఖకు సంబంధించిన సూచనలు ఇచ్చారు.

తాగునీటి కోసం నిరసన



ప్రజాశక్తి -వెంకటగిరి: తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ తిరుపతి జిల్లా, వెంకటగిరి మున్సిపాలిటీ 25వ వార్డు కాంపాలెం ప్రాంతానికి చెందిన మహిళలు మంగళవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. మూడు రోజులుగా తాగునీరు రావడం లేదని, బోర్లు కూడా పని చేయక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నామన్నారు. అధికారులు, సిబ్బందికి విన్నవించినా సమస్య పరిష్కరించకపోతే, దిక్కున చోట చెప్పుకోండి అంటూ తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని స్థానికంగా ఉన్న ఎంఆర్పిఎస్ నాయకులను కోరితే వారు మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించకపోతే తమ ప్రాంతానికి చెందిన 100 కుటుంబాల మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిరసన చేపడుతామని హెచ్చరించారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



ప్రజాశక్తి -ఏర్పేడు: ఎంపీడీవో సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో పీ 4 సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మండల ప్రగతి భవనంలో మంగళవారం నిర్వహించారు. పీ 4 సర్వేను ఏ విధంగా చేపట్టాలి, పేదలను ఎలా గుర్తించాలి అనే అంశంపై పంచాయతీ కార్యదర్శులకు క్షుప్తంగా వివరించారు. మండలంలోని 40 పంచాయతీల కార్యదర్శులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నారాయణలో స్మార్ట్ ఇండియా హాకథాన్



ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు, నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ స్థాయి (ఇంటర్నల్) స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025 ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆవిష్కరణాత్మక ఆలోచనను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఒక ప్రతిష్ఠాత్మక పోటీ అన్నారు. సాఫ్ట్వేర్, హార్డ్వేర్ ప్రాజెక్టులు, డిజిటల్ పరిష్కారాలు మొదలైన విభాగాల్లో ఈ హాకథాన్ ద్వారా పలు సమస్యలకు పరిష్కారాలు విద్యార్థులే చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు విద్యార్థులు అన్ని డిపార్మెంట్ నుంచి 121 టీమ్స్, ఒక్కో టీంకి ఆరుమంది విద్యార్థులు చొప్పున మొత్తం 726 మంది పాల్గొన్నారు. ఇందులో నుంచి 50 టీమ్స్‌ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ , కళాశాల డీన్ విశ్వక్సేన రెడ్డి, ఏవో కొండారెడ్డి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

పి 4 సర్వేపై శిక్షణ



ప్రజాశక్తి-కోట: కోట మండలం, స్థానిక మండల కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం పి4 సర్వే పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చెందోడు పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులకు మండలంలోని సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీ కిరణ్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలు, మార్గదర్శి మధ్య అవగాహన, అనుసంధానం చేయు విషయమై తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు.

మహిళల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యం

ప్రజాశక్తి - బాలాయపల్లి: దేశ వ్యాప్తంగా మహిళల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నిండలిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మహిళలు ఆరోగ్యకరంగా చూడడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు.

ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించండి

ప్రజాశక్తి - బాలాయపల్లి: ముప్పై ఐదు ఏళ్ల వయస్సు ఉన్న వారిని ఓటర్ల జాబితాలో జాగ్రత్తగా పరిశీలించాలని డిప్యూటీ తహసీల్దార్ సందీప్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయం, సమావేశ భవనంలో మండలంలోని బిఎల్ఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 – 2025 ఓటర్ల జాబితాలలో ముప్పై ఐదేళ్ల వయసున్న ఓటర్లను గుర్తించి, లిస్టు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మైనార్టీ నాయకులు



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మస్జిద్ ఏ ముఖద్దస్ అభివృద్ధి పనులకోసం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఒక కోటి ఇరవై ఐదు లక్షల రూపాయల మేరకు నిధులు మంజూరు చేయవలసినదిగా సిఫార్సు పత్రం ఇచ్చారు. తిరుపతి జిల్లా కలెక్టర్‌కు ఆయన ఇచ్చిన పత్రాన్ని మస్జిద్ ఏ ముఖద్దస్ కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ నాయకులు అందించారు. స్పందించిన కలెక్టర్ నిధుల విడుదల కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మైనారిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ప్రెసిడెంట్ మొహమ్మద్ గౌస్, చిత్తూరు పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ షబ్బర్, నగరి నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ హమీద్ బాషా, యూనిస్, జీలు, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

సోమల మండలంలో కలెక్టర్ పర్యటన

పాయలగుట్ట, గువ్వలగుట్ట గ్రామస్తులతో ముఖాముఖీ



గండిపడిన గువ్వలగుట్ట దారిని పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి- సోమల: ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాలను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సోమల మండలం పాయలగుట్ట, గువ్వలగుట్ట గ్రామాలలో జిల్లా కలెక్టర్ సోమల మండలం, ఇరికిపెంట పంచాయతీ, చెన్నపట్నం చెరువులను స్కూటర్ లో వెళ్ళి పర్యటించి గ్రామ ప్రజలతో ముఖ్యముఖీ మాట్లాడారు. తమ గ్రామానికి విచ్చేసిన కలెక్టర్‌కు ప్రజలు ఘనస్వాగతం పలికారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారా ఉపాధి పొందవచ్చునని, గిరిజన పిల్లలను తమ తల్లిదండ్రులు తప్పక బడికి పంపాలని, విద్య గిరిజన కుటుంబాలలో సమూల మార్పులు తెస్తుందన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. పాయలగుట్టలో ప్రజల సమస్యలను ఆరా తీయగా గ్రామ ప్రజలు పాయలగుట్టకు వెళ్ళే దారి సరిగాలేదని, శాశ్వత పరిష్కారం కోరారు. చెన్నపట్నం చెరువు కట్ట కింద వైపు గండిపడి ఉన్న గువ్వలగుట్ట దారిని పరిశీలించారు. గండిపడిన దారిలో కల్వర్ట్ నిర్మించడానికి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని పిఆర్ అధికారులను ఆదేశించారు. ఆధార్, రేషన్ కార్డులు లేని వారికి కార్డులు మంజూరు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిపిఓ సుధాకర్, తహశీల్దార్ మధుసూదన్, ఎంపిడిఓ ప్రసాద్, ఇరిగేషన్ శాఖ అధికారి ఝాన్సీ, ఇరికిపెంట సర్పంచ్ రెడ్డెప్ప, ఏఎంసి ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు, ఇరికిపెంట చెరువు ఛైర్మన్ గల్లా బోస్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవకులు భగవద్బంధువులు

టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులు భగవద్బంధువులు అని టీటీడీ ఛైర్మన్ బిఆర్.నాయుడు అన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన శ్రీవారి సేవకులతో ఛైర్మన్ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ప్రతిసారి శ్రీవారి సేవకుల గురించే ప్రస్తావిస్తానని తెలిపారు. దేశంలోని ఎంతోమంది ప్రముఖులు శ్రీవారి సేవ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తుల్లోనే భగవంతుడు ఉన్నాడని, వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో శ్రీవారి సేవను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. శ్రీవారి సేవా విభాగం పదింతలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శ్రీవారి సేవకుల సేవా కాలం ముగిసిన అనంతరం వారు భక్తులకు అందిస్తున్న విశేష సేవలకుగాను మరింత మెరుగైన స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్ మాట్లాడుతూ భక్తులకు సేవనందిస్తూ భగవంతుని కైంకర్యం చేస్తున్న శ్రీవారి సేవకులు ఎంతో అదృష్టవంతులని అన్నారు. తమ సందేశంలో అదనపు ఈవో సిహెచ్.వెంకయ్యచౌదరి మాట్లాడుతూ భగవంతునికి భక్తునికి మధ్య అనుసంధానకర్తలుగా శ్రీవారి సేవకులు తమ సేవలు అమోఘంగా అందిస్తున్నారు. పని వేళలతో పని లేకుండా నిరంతరం భక్తుల సేవలో అహర్నిశలు శ్రమించే టీటీడీ ఉద్యోగులకు ప్రతి విభాగంలోనూ నేడు శ్రీవారి సేవకులు వెన్నుదన్నుగా ఉంటూ భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. ముఖ్య నిఘా భద్రతాధికారి మురళీ కృష్ణ శ్రీవారి సేవకుల సేవలు గణనీయమని కొనియాడారు. డీఎఫ్వో ఫణి కుమార్ నాయుడు, సీపీఆర్వో డాక్టర్ టి.రవి అధికారులు పాల్గొన్నారు.

లేఅవుట్స్‌లో అప్రోచ్ రోడ్డుకు నివేదికలు సమర్పించండి

నిధులు మంజూరు చేస్తాం :కలెక్టర్



గృహ నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): గృహ నిర్మాణాల వేగవంతంలో హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాలు, బంగారుపాళ్యం మండలాలకు సంబంధించిన హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతి పై హౌసింగ్ అధికారులు, డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో ఉన్న గృహాలను, లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పనిచేయాలని, పురోగతి సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్ధిదారులు తెలియజేయాలన్నారు. వివిధ లేఔట్ లలో పలు సమస్యల పై కలెక్టర్ ఆరా తీశారు. అప్రోచ్ రోడ్డు, విద్యుత్ సౌకర్యం, త్రాగు నీటి కొరకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తనకు నివేదికలు అందజేస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. హౌసింగ్ నిర్మాణాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. పేదల గృహనిర్మాణ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నిర్దేశించిన లక్ష్యాలు సాదించకపోవడం పై గృహ నిర్మాణ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణ ప్రస్తుత దశ నుండి తదుపరి దశకు తీసుకువెళ్లేలా గృహ నిర్మాణశాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పూతలపట్టు నియోజకవర్గం సంబంధించి 10,168 ఇళ్ళు మంజూరు కాగా ఇందులో రూ.14.30 కోట్ల ఖర్చుతో 7,979 ఇళ్లు పూర్తి అయ్యాయని 2189 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జీడీ నెల్లూరుకి సంబంధించి 11,167 మంజూరు కాగా ఇందులో రూ.14.76 కోట్లతో 8,225 ఇళ్ల నిర్మాణాలు పూర్తికాబడినయని 2,942 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. యాదమరి మండలానికి సంబంధించి 1,511 మంజూరు కాగా ఇందులో రూ. 2.11 కోట్లతో 1,172 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, 339 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. బంగారుపాళ్యం మండలానికి సంబంధించి 3,128 మంజూరు కాగా ఇందులో రూ.4.23 కోట్లతో 2275 ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా 853 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పూతలపట్టు మండలానికి సంబంధించి 1716 మంజూరు కాగా ఇందులో రూ. 2.49 కోట్లతో 1439 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, 277 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సుబ్రమణ్యం, ఈఈ సంకరప్ప, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన టైర్స్‌కు చిరునామా కాంటినెంటల్ టైర్స్





ప్రజాశక్తి- తిరుపతి సిటీ: వాణిజ్యం పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో అన్ని రకాల వాహనాలు నాణ్యమైన టైర్స్‌కు కాంటినెంటల్ టైర్స్ చిరునామాగా నిలుస్తోందని ఆ షోరూమ్ యాజమాని పి.గిరి తెలిపారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని ఆటోనగర్‌లో ఆ షోరూమ్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా వ్యాపారరంగంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తూ, వారి మన్నలను పొందాం. మా ప్రయాణం 1985లో ప్రారంభమైందని, మా నాన్న ఎలుమలై నాణ్యమైన సేవ, నమ్మకం అనే పునాదిపై నిర్మించిన సెకండ్ హ్యాండ్ టైర్ దుకాణాన్ని ప్రారంభించాం. అప్పటి నుంచి వినియోగదారుల నమ్మకాన్ని చురుగొని, అంచెలంచెలుగా ఎదుగుతూ నూతన టైర్ల షోరూమ్స్‌ను తిరుపతి నగరంలో రెండు బ్రాంచిలు ఏర్పాటు చేసి, వినియోగదారులకు మరింత దగ్గరయ్యాము. 2016లో మరింత మెరుగైన సేవలందించేందుకు అప్‌గ్రేడ్ చేసిన ఆపర్లు, మెరుగైన సౌర్యాలతో కొత్త టైర్ స్టోర్ (సూపర్‌టైర్స్)ను ప్రారంభించాము. నేడు వినియోగదారులకు లెగసీ, ట్రస్ట్, ఆధునిక శ్రేష్ఠతను మిళితం చేస్తూ, ప్రమియర్ టైర్ సర్వీస్ అనుభవాన్ని అందిస్తుండడం తమకు గర్వకారణం అన్నారు. ప్రయోగత్మాక ప్రయోగశాల తారక్సా గమ్ ల్యాబ్ అంక్లమ్ 2018లో మెక్లెన్- బర్గ్ వర్పోమర్న్ జర్మనీలో ప్రారంభించబడింది. ఈ ప్రయోగశాల రష్యన్ డాండెలీ- ఆన్‌ల పెంపకం, ప్రాసెసింగ్‌పై సంచలనాత్మక పరిశోధనలను నిర్వహిస్తున్నాం. ఇది రబ్బరు చెట్టుకు ముడిసరుకు ప్రత్యామ్నాయ వనరుగా ఉంది. ఇది పర్వారణ అనుకూల టైర్ ఉత్పత్తిలో ఒక పెద్ద ముందడుగని పేర్కొన్నారు. కాంటినెంటల్ సెల్ మా టైర్ నైపుణ్యం. గ్రామీణ ఇంజనీరింగ్‌లో 150 సంవత్సరాల విశ్వాసాన్ని కల్గి ఉందని, అలాంటి కంపెనీతో సుమారు దశాబ్దానికి పైగా ఒప్పందం చేసుకుని, నాణ్యమైన టైర్లను వినియోగదారులకు అందిస్తున్నాం. వినియోగదారుల నమ్మకాన్ని చురుగొని, నాణ్యతలో రాజీపడకుండా వ్యవహరిస్తున్నాము. మా వద్ద అన్ని రకాల టైర్లు, ప్రముఖ కంపెనీలైన కాంటినెంటల్, బ్రిడ్జిస్టోన్, యోకోహామ, సీయాట్ వంటి కంపెనీల టైర్లు కూడా తమ వద్ద సరసమైన ధరలకు లభ్యమవుతాయని, వినియోగదారులు దీన్ని సద్వినియోగం చేసుకోండి. వివరాలకు 9108414314 ఫోన్ నెంబరును సంప్రదించండి..

నిర్మాణ రంగంలో నాణ్యతకు మరో పేరు

ఆదిత్య బిల్డింగ్ సొల్యూషన్స్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: గత దశాబ్దా కాలానికి పైగా నిర్మాణ రంగంలో నాణ్యతకు మారు పేరుగా ఆదిత్య బిల్డింగ్ సొల్యూషన్స్ నిలుస్తోందని ఆ సంస్థ అధినేత మేళం నరేంద్ర తెలిపారు. స్థానిక తిరుమల బైపాస్‌రోడ్డులోని ప్రకాశం మున్సిపల్ పార్కుకు అత్యంత సమీపంలో ఉన్న ఆ సంస్థ కార్యాలయంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. ఆదిత్య బిల్డింగ్ సొల్యూషన్స్ ద్వారా అప్రూవల్స్, బిల్డర్స్, కన్సెక్షన్స్, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్స్‌లో తమకు తామే సాటిగా నిలిచామన్నారు. దశాబ్దకాలానికి పైగా నగరంలో తమ కార్యాకలాపాలు నిర్వహిస్తూ నాణ్యతకు మార్పుపేరుగా నిలిచామన్నారు. వినియోగదారులకు మన్నిక, నాణ్యతకు గట్టి భరోసా ఇస్తున్నామన్నారు. 30 సంవత్సరాలుగా సివిల్ ఇంజనీరింగ్‌లో రాణిస్తూ, ఆ అనుభవంతో పది సంవత్సరాలుగా తిరుపతిలో తమ సంస్థ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. హాస్పిటల్స్, స్కూల్స్, బారీ షాపింగ్ మాల్స్ నిర్మాణానికి సంబంధించిన డిజైనింగ్, ప్లానింగ్, ఆకర్షణీయంగా అందిస్తూ, త్వరతగతిన అప్రూల్స్‌ను ఇప్పిస్తూ, వినియోగదారులు అభిరుచులకు తగ్గట్టు నిర్మాణాలను డిజైన్ చేసి అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కేవలం తిరుపతి, పరిసరాల ప్రాంతాల్లోనే 70కి పైగా బారీ భవంతులు నిర్మించామన్నారు. పంచాయతీ, కార్పొరేషన్, మునిసిపాలిటీల్లో కూడా ఇంటి నిర్మాణానికి అవసరమైన అప్రూవల్స్ త్వరగతిన అందించి, వినియోగదారుల మన్నలను పొందుతున్నామన్నారు. తమ సేవలు అవసరమైన వారు 9133533289 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.



సర్వీస్ రిజిస్టర్ ఇవ్వడం లేదు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పెన్షన్ పెంపుదల కోసం ఉద్యోగ సర్వీస్ రిజిస్టర్ ఇవ్వాలని చిత్తూరులోని తపోవనం ఆశ్రమ పాఠశాల యాజమాన్యం చుట్టూ ఎన్నో ఏళ్లుగా తిరుగుతున్నా ఇవ్వడం లేదని విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి ఆరోపించారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను చిత్తూరులోని తప్పవనం ఆశ్రమం పాఠశాలలో 1973 నుండి 1984 వరకు పనిచేశానని చెప్పారు. 1984 డీఎస్సీలో ఉద్యోగం సాధించి పదవీ విరమణ చెందానని చెప్పారు. తపవనం పాఠశాల నుంచి జడ్పీ సర్వీస్‌కు వచ్చేందుకు సర్వీస్ రిజిస్టర్ ఇవ్వలేదన్నారు. సర్వీస్ రిజిస్టర్ లేకపోవడంతో గత సర్వీసు ద్వారా రావాల్సిన లబ్ధిని కోల్పోతున్నానని ఆవేదన చెందారు. ప్రస్తుతం తక్కువగా పింఛన్ వస్తుందని.. పూర్వసర్వీసు రిజిస్టర్ అందితే పెన్షన్ పెరుగుదలకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులు స్పందించి సర్వీస్ రిజిస్టర్ అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.